తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి

మంగళవారం

15 అక్టోబర్ 2024

పేజీలు : 08



# జోరుగా కోటమైసమ్మ జాతర

## వర్షంలోను జనతాకిడి



**కారేపల్లి, అక్టోబర్14(జనంసాక్షి) :** దసరా సందర్బంగా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మతల్లి ఆలయం వద్ద జరుగుతున్న జాతర మూడో రోజు జోరుగా సాగుతుంది. జాతరకు వర్షం కల్గిస్తున్నా... జనాల తాకిడి తగ్గటం లేదు. వర్షం వచ్చేసమయంలో దుకాణాల టెంట్లు ఆలయల ప్రాంగణం, సత్రాల వద్ద తలదాచుకుంటూ వర్షం తగ్గిన సమయంలో జాతరలో వినోదసాధనాలు ఎక్కి కేరింతలు కొడుతున్నారు. జాతరలో యువకుల సందడి అంతా ఇంతా కాదు. బూరల ధ్వనులతో జాతరను హెూరేత్తిస్తున్నారు. యువకుల చేష్టాలు శృతిమించితే వెంటనే పోలీసులు రంగంలోకి దిగి బూరలను లాక్కొంటున్నారు. సింగరేణి సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్.రాజారాం లు స్వయం ట్రాఫిక్ నియంత్రిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారు.పోలీసుల ముందుస్తు చర్యలతో జాతరలో ట్రాఫిక్ జామ్ లు లేకుండా పోయాయి. జాతరకు ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో కోటమైసమ్మ తల్లి దర్శించుకోని పూజలు చేశారు.





# సన్న రకం వరి ధాన్యానికి రూ:500 బోనస్, మద్దతు ధర కొనుగోలు కేంద్రాల్లోనే లభ్యం..

**కల్లూరు అక్టోబర్ 14(జనం సాక్షి)**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వర్షాకాలం సీజన్లో రైతులు సాగు చేసిన సన్న రకం వరి పంటకు 500 రూపాయలు బోనస్ తో పాటు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యాన్ని కొనేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తాసిల్దార్ పులి సాంబశివుడు ,ఏవో మాదాబత్తుల రూప కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి స్పష్టం చేశారు. రైతులు తమ ధాన్యాన్ని తక్కువ ధరకు.దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అమ్ముకొని ఆర్థికంగా లాభం పొందాలని కోరారు. కల్లూరు మండలంలోని కొర్ల గూడెం లో ఐకెపి డి ఆర్ డి ఏ, , స్వర్ణ భారతి గ్రామ సమైక్య ఆధ్వర్యంలో ముందస్తుగా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా దేవి,తాసిల్దార్ పులి సాంబశివుడు, మండల స్పెషల్ ఆఫీసర్ సునీత, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏవో ఎం రూప, ఐకెపి ఎపిఎం మాదాసు వెంకట రామారావు తో కలసి

మిగతా 9లో..

# ప్రజావాణిలో 32 దరఖాస్తుల స్వీకరణ

ధాన్యం పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి

గ్రామాలలో మున్సిపాలిటీలలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

వార్తా మెయిన్ పేజీలో..



# నేడు ఇందిరమ్మ కమిటీల ఏర్పాటును పూర్తి చేయాలి

కలెక్టర్ సి.నారాయణరెడ్డి



వార్తా మెయిన్ పేజీలో..

# మంత్రి, ఎమ్మెల్యేలను కలిసి కృతజ్ఞతలు తెలిపిన పోడుదారులు

**ములకలపల్లి, అక్టోబర్ 14 జనంసాక్షి:** ములకలపల్లి మండలం మంగళిగుట్ట గ్రామానికి చెందిన పోడుదారులకు ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందించింది. దీంతో గ్రామానికి చెందిన పోడుదారులు సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావును గండుగులపల్లి లోని ఆయన స్వగృహంలో, ఎమ్మెల్యే జారె ఆది నారాయణను క్యాంపు కార్యాలయంలో కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోడుపట్టాలు పొందిన రైతులు ప్రభుత్వం ఇచ్చిన మేరకే వ్యవసాయం చేసుకోవాలని, ఇతర ప్రాంతాల్లో పోడు కొట్టవద్దని, రైతులకు సోలార్ సిస్టమ్ ద్వారా వ్యవసాయ మోటార్లకు విద్యుత్ అందించేందుకు కృషిచేస్తామని మంత్రి, ఎమ్మెల్యేలు పోడుదారులకు వివరించారు. మంత్రి, ఎమ్మెల్యేలను కలిసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సొసైటీ చైర్మన్ పర్వతనేని అమర్నాథ్, పాలకుర్తి రత్నభూషణం, కొమ్మిరాజు శ్రీను, సురభి రాజేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలకుర్తి రవి, పెనుబల్లి పెద్దసూర్యనారాయణ, మంగళిగుట్ట పోడుదారులు, మహిళలు ఉన్నారు.





## కానిస్టేబుల్ మృతికి కొవ్వొత్తులతో నివాళి

బూర్గంపహాడ్ అక్టోబర్ 14 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేసిన సాగర్ మృతికి నిరసనగా మండల పరిధిలోని అంజనాపురం గ్రామస్థులు సోమవారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నివాళులర్పించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ కానిస్టేబుల్ మృతికి కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్నట్లు గ్రామయువత తెలిపారు. కానిస్టేబుల్ సాగర్ మృతికి కారకులైన వారిని శిక్షించి సాగర్ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంజనాపురం గ్రామస్థులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ వెంటనే పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

- ఇందిరమ్మ గ్రామ కమిటీల ఎంపిక లో పారదర్శకత పాటించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్

**ములకలపల్లి, అక్టోబర్ 14 (జనం సాక్షి) :**
అర్హులైన పేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కోరకు గ్రామ కమిటీల ఎంపిక మొదలుపెట్ట బోతుందని ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా ఎంపిక జరగాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రతి నిరుపేద కుటుంబానికి ఇవ్వాలని ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా ఎంపిక జరగాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల దాటిన రైతులకు వెంటనే రైతు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని ఆరు గ్యారంటీల అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారులేని పక్షంలో ప్రజలని సమీకరించి పోరాటం నిర్వహిస్తామని అన్నారు ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,మాలోతు రావూజా, వూకంటి రవికుమార్, పోడియం వెంకటేశ్వర్లు, నిమ్మల మధు, గోపగాని లక్ష్మీ నరసయ్య, బైరు ప్రసాద్,పాయం అమల, కుంజా రాంమూర్తి, డిష్ రాంబాబు,బుగ్గా వెంకటనర్సమ్మ,వర్షా శ్రీరాములు,వర్క రుక్మధరావు,పద్దం తిరుపతమ్మ, సున్నం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## ఐటీ కంపెనీని ప్రారంభించిన ఎమ్మెల్యే వెంకటరావు

**భద్రాచలం, అక్టోబర్ 14 (జనం సాక్షి) :**
పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు సోమవారం నూతనంగా ప్రారంభించిన వెబ్టెక్స్ ఐటీ కంపెనీని ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భద్రాచలంలో మొట్ట మొదటి ఐటీ కంపెనీని ప్రారంభించినందుకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మారుమూల ప్రాంత యువతి యువకులు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని నిర్వహికులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, హనుమంతు రావు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ వత్తిళ్లకు అధికారులదే బాధ్యత

- కానిస్టేబుల్ ఆత్మహత్యకు కారకుల పై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్
- బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి

**బూర్గంపహాడ్ ఆక్టోబర్ 14 (జనంసాక్షి) :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- జిల్లాలో రాజకీయ వత్తిళ్లు అధికమయ్యాయని... రాజకీయంగా ఉన్న వత్తిళ్లకు అధికారులు తలొగ్గకుండా సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని, రాజకీయ వత్తిళ్లు ఉన్నాయంటూ అధికారులు సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తే రాబోయే రోజుల్లో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని దానికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖలో ఎందుకు ఆత్మహత్యలు జరుగుతున్నాయి... దానికి కారణమెవరు ఎస్పీ, ఉన్నతాధికారులు దృష్టిపెట్టాలి... ప్రతి పోలీస్టేషన్లో ఏం జరుగుతుందో నివేదికలు తెప్పించుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు రాజకీయ నాయకుల కోసం పనిచేస్తున్నారా... ప్రజల కోసం పనిచేస్తున్నారా అంటూ మండిపడ్డారు. పోలీసు శాఖలో వరుస ఆత్మహత్యలపై పోలీసు




శాఖ ఉన్నతాధికారులు దర్యాప్తు చేయాలని... పోలీసులే ఆత్మహత్యలు చేసుకుంటే ప్రజలకు ఎలాంటి రక్షణ కల్పిస్తారని పోలీసుశాఖ తీరుపై మండిపడ్డారు. తాజాగా జరిగిన కానిస్టేబుల్ సాగర్ ఆత్మహత్యకు కారకులైన వారిపై ఉన్నతాధికారులు కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనలపై దృష్టి సారించకపోతే బీజేపీ ద్వారా రాబోయే రోజుల్లో ఎస్సీ, ఎస్టీ కమీషన్, మానవహక్కుల కమీషన్, మహిళా కమీషన్తో పాటు కేంద్రంలో ఉన్న మా మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి వంటి వారికి నివేదికలు అందించి న్యాయం జరిగేలా చూస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుగులోతు బాలునాయక్, బీజేపీ మండల అధ్యక్షుడు బీరక సాయి శ్రీను, చుక్కపల్లి బాలాజీ, రవినాయక్ పాల్గొన్నారు.




## ఇల్లెందుకు ఆర్టీసీ డిపో వరం

### కానీ ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు..

**ఇల్లందు,అక్టోబరు15(జనంసాక్షి):**
తెలంగాణలోని అతిపెద్ద పండుగ అయినటువంటి దసరా సెలవులకు దూరంగా ( ప్రైవేట్. గవర్నమెంట్. హాస్టల్స్. ఇతర ఆత్ర పనులు) నివసించేటువంటి ప్రజలు తమ సొంత ప్రాంతానికి వచ్చినటువంటి ప్రజలకు తిరిగి వెళ్ళుటకు తిప్పలు మాత్రం తప్పలేదు పలు ప్రాంతాలకు వెళ్ళుటటువంటి ప్రజలు ఇబ్బందులకు గురి అవ్వడమే కాకుండా ఖమ్మం మహబూబాబాద్ కొత్తగూడెం మరియు ఇల్లందు డిపోల సంబంధించి సర్వీసులు ఉన్నా కూడా సమయానికి ప్రజల రద్దీ ఉండడం వల్ల ఆలస్యం జరగడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురైనటువంటి ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు స్ సౌకర్యం మహిళలకు వరంగా మారిన బస్సు సౌకర్యాలు సమయానికి అందకపోవడం వల్ల మహిళలతో పాటు చిన్నారులు కూడా ఇబ్బందులకు గురి అవడం గమనించాల్సిన దగ్గా విషయం అలానే మనకు చెరువులో ఉన్నటువంటి ఉసిరికాయ పల్లి గ్రామంలో గల కోట మైసమ్మ తల్లి దేవస్థానము జాతర చూడడానికి వచ్చినటువంటి భక్తులకు కూడా అతి చేరువలో ఉన్న ప్రాంతం ఇల్లెందు జాతర చూడడానికి వచ్చినటువంటి భక్తులకు రవాణా సౌకర్యం ఉన్నా కానీ ఇంకా ఉంటే బాగుండునేమో కానీ ప్రజలకు ఇబ్బందులు గ్నురి కావడం తప్పడం లేదు మరిన్ని సర్వీ సులు పెంచే అవకాశం ఉంటే బావుంటుందని ప్రయాణికుల ఆలోచన..

## ఎంబిబిఎస్ సీట్లు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు సన్మానం

**కల్లూరు అక్టోబర్ 14 (జనంసాక్షి):**
కల్లూరు లోని శాంతినగర్ కాలనీకి చెందిన పలువురు విద్యార్థులు కొత్తపల్లి స్వరూప, తేల్ల పుట ఉదయ్ కిరణ్, నల్లగట్ల మహిత ఎంబిబిఎస్ సీట్లు సాధించటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సోమవారం స్థానిక శాంతినగర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, టిఆర్ఎస్ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, గ్రామపంచాయతీ ఈవో నంది శెట్టి నాగేశ్వరరావులు పాల్గొని విద్యార్థులను అభినందిస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ ఈ సందర్భంగా జరిగిన సభలో బి ఆర్ ఎస్ నాయకులు డాక్టర్ లక్కినేని



రఘు మాట్లాడుతూ ఎంబీబీఎస్ సీటు సాధించటం ఒకప్పుడు సాధ్యమయ్యే పని కాదని ప్రస్తుత కాలంలో విద్యార్థులు ఎంబీబీఎస్ సీటు కొరకు చాలా కృషి చేస్తూ ఎంబీబీఎస్ సీటు సాధించటం గొప్ప విషయమని కొనియాడారు. కష్టం అనుకోకుండా ఇష్టంతో చదివితే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన శాంతినగర్ కాలనీ విద్యార్థులు ప్రణాళికా ప్రకారం క్రమశిక్షణతో చదివి ఎంబిబిఎస్ సీట్లు సాధించటం గర్వించదగ్గ విషయం అన్నారు. మెడికల్ రంగంలో ఎమ్మెస్ ,ఎండిలు చేసి శాంతినగర్ కి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలంటూ కోరారు. అనంతరం ఈవో నంది శెట్టి నాగేశ్వరరావు , డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్రావు లను శాంతినగర్ వాసులు శాలువాలు పూలమాలలతోఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపాటి నాగేశ్వరరావు రిటైర్డ్ పంచాయతీ సెక్రెటరీ, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు , కొత్తపల్లి వెంకటేశ్వర్లు కె.వి ఎస్డిఎస్ ఉపాధ్యక్షులు , కొండూరి కిరణ్ కుమార్ ఖమ్మంపాటి వీరస్వామి , కొత్తపల్లి వెంకటేశ్వర్లు మాజీ వార్డు సభ్యులు, వెంగళ పెంటయ్య , గుర్రాల సత్యానందం ఫాస్టర్, కనకపుడి జయరాజు ఎస్ డి ఎస్ కోశాధికారి, ఉపాధ్యాయులు గుర్రాల సుధీర్ కుమార్, సంగెపు రామకృష్ణ ఖమ్మంపాటి శ్రీనివాసరావు ఎస్ డి ఎస్ ప్రధాన కార్యదర్శి, అనిల్ అద్దంకి, మతిపోగు రాము, మోదుగు రమేష్, కొత్తపల్లి వీరేందర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

- క్రీడలు ఐకమత్యాన్ని చాటుతాయి..
- క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని పెంచడానికి కృషి చేస్తాను..
- యువత అభిరుచి గల రంగాల్లో రాణించాలి..
- సామాజిక కార్యకర్త యువజన నాయకుడు వల్లంల సంతోష్ యాదవ్



**మర్రిగూడ, అక్టోబర్ 14,(జనంసాక్షి):** విద్యార్థులు, యువత అభిరుచి గల రంగాల్లో పాల్గొని రాణించాలని సామాజిక కార్యకర్త, యువజన నాయకుడు వల్లంలో సంతోష్ యాదవ్ అన్నారు. ఆదివారం విజయదశమి దసరా పండుగ సందర్భంగా గ్రామంలో ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంటును నిర్వహించారు. టోర్నమెంట్లో ప్రథమ గెలుపొందిన. మాచర్లం హనుమంతు టీం కు.. 11,116 రూపాయలు, ద్వితీయ బహుమతి గెలుపొందిన శోభన్ టీంకు 5116 రూపాయల నగదును బహుమతి ని సంతోష్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ యాదవ్ మాట్లాడుతూ... క్రీడలు క్రీడాకారుల మధ్య స్నేహభావాన్ని ఐకామత్యాన్ని పెంచుతాయని అన్నారు.. గెలిచినవారు మరిన్ని విజయాలను అందుకోవాలని. ఓడినవారు ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని విజయాన్ని అందుకోవాలని కోరారు క్రీడలు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడమే కాకుండా స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు కార్యక్రమంలో యువజన సంఘాల సభ్యులు, గ్రామస్తుల పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్ట చాంపియన్ కందుల తేజస్వినినీ అభినందించిన కలెక్టర్లు



నల్గొండ బ్యూరో,అక్టోబర్13,(జనం సాక్షి) డబ్ల్యూపీసీ(వరల్డు పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నల్లకుంటలో జరిగిన అంతర్‌రాష్ట్ర తెలంగాణ జిల్లాల వెయిట్ లిఫ్టింగ్‌లో మొదటి చాంఫియన్ షిప్‌ను నల్లగొండకు చెందిన కందుల తేజస్వినిగౌడ్ నీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్ శ్రీనివాసులు అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టీమ్ 3 కేటగిరి అండర్19 వెయిట్ లిఫ్టింగ్ 120 కేజిల విభాగంలో మొదటి స్థానంలో నిలిచి రికార్డు సృష్టించిన తేజస్విని ఇంకా జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మోతిలాల్ కోచ్ రఘు, వెంకటరమణా గౌడ్,అభి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వైభవంగా అమ్మవారి ఊరేగింపు

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 14 (జనంసాక్షి ) :** శ్రీ అష్టలక్ష్మి శ్రీ చక్ర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం దేవి శరన్నవరాత్రుల ముగింపు వేడుకలు కొండమల్లేపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.దేవి శరన్నవరాత్రుల ముగింపు సందర్భంగా అమ్మవారి ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు.అమ్మవారిని పూల రథంపై ఉంచి భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ప్రత్యేక వాహనం వెంట భజనలు, కోలాటాల బృందాల నృత్యాలతో ఊరేగింపు వేడుకలు వైభవంగా సాగాయి.అమ్మవారి ఊరేగింపు వేళ భక్తులు అడుగడుగునా అమ్మవారికి నీరాజనాలు పలికారు.భక్తులు టెంకాయ, పూలు, పండ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.జాతీయ రహదారుల వెంట దారి పొడవునా మహిళలు అమ్మవారికి ఘనంగా స్వాగతం పలికారు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, ప్రసాదాలు పంపిణీ చేశారు.అమ్మవారి ఊరేగింపు వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు చర్యలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షుడు పూరె జనార్దన్, ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్, కోశాధికారి ముచ్చర్ల కరుణాకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అంకిశెట్టి శేఖర్,పట్టణ అధ్యక్షుడు సముద్రాల ధనయ్య, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్, కోశాధికారి కర్నాటి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు ఆలంపల్లి నరసింహ, జిన్నం రామ్మూర్తి, నీలా లక్ష్మయ్య, ఆలంపల్లి రాములు, ఆకుతోట లక్ష్మీనారాయణ, చందా ధనుంజయ, రాచమల్ల నరసింహ, మారం వెంకటేశ్వర్లు, దొడ్డి సుధాకర్, దుండిగళ్ళ అశోక్,సముద్రాల వెంకటేశ్వర్లు, నీలా ఉదయశ్రీ, బూరుగు శ్రీకాంత్, కామిశెట్టి హరీష్, సముద్రాల మహేష్, నీలా విజయ్ పోల శ్రీనివాస్,బండారు శ్రీకాంత్, చెట్లపల్లి శ్రీనివాస్, పంపాటి శ్రీధర్, వీరమల్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ ను మూడు రోజుల పోలీస్ కష్టడికి అనుమతించిన కోర్టు

**హుజూర్ నగర్, అక్టోబర్ 14 (జనంసాక్షి):** ప్రభుత్వ భూములను అక్రమంగా ఇతరుల పేరుతో బదిలీ చేసి ఆ భూములపై వచ్చిన రైతుబంధు పైకాన్ని కాజేశారనే ఆరోపణలతో హుజూర్ నగర్ గత తహసిల్దార్ జయశ్రీ అరెస్టు కాబడి స్థానిక సబ్ జైల్లో ఉన్న విషయం తెలిసిందే. స్థానిక పబ్లిక్ ప్రాసిక్యూటర్ షకీల్ అహ్మద్ అన్సారి తెలిపిన వివరాల ప్రకారం తహశీల్దార్ జయశ్రీ ని తదుపరి విచారణ కొరకు పోలీస్ కస్టడీకి అనుమతించమని స్థానిక సీఐ చరమందరాజు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా హుజూర్ నగర్ జూనియర్ సివిల్ జడ్జి ఒకరోజు కస్టడీకి అనుమతించారు. తిరిగి సోమవారం స్థానిక సీఐ చరమందరాజు తహశీల్దార్ ను మూడు రోజుల కస్టడీకి కి ఇవ్వమని కోరుతూ హుజూర్ నగర్ న్యాయమూర్తి సెలవులో ఉన్నందున కోదాడ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం జయశ్రీ ని మూడు రోజుల కస్టడీకి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కాగా జయశ్రీ కి బెయిల్ మంజూరి చేయాలంటూ దాఖలైన బెయిల్ పిటిషన్ ను న్యాయమూర్తి కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఆత్మకూరు ఎస్ అక్టోబర్ 14 జనంసాక్షి :** మండలంలోని ఏపూర్ ఉన్నతపాఠశాలలో 2008-09లో 10 వ తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆశ్వాక్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. 15 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. నాటి ఉపాధ్యాయులు పుప్పాల మల్లయ్య , పజ్జూరి భిక్షం,నారాయణ రావు, సుదర్శన్, చంద్రశేఖర్ ,కిరణ్ లను పూర్వవిద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల మహేష్ ,నవీన్, మురళి, వీరభద్రి ,జనార్ధన్, మహేష్, లింగస్వామి, యాదగిరి ,శ్రీను, నరసింహ, రషీద, ప్రశాంతి, మంజుల, మౌనిక, సరిత , జ్యోతి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

**భద్రాచలం,అక్టోబర్ 14 (జనంసాక్షి).:** భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి జిల్లాల పరిధిలోని గిరిజన నిరుద్యోగ యువతకు అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, బ్యూటీషియన్, టైలరింగ్(మహిళలకు మాత్రమే), అలాగే రైతులకు తేనెటీగల పెంపకం కోర్సులలో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐటిడిఏ పిఓ బి.రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్ శిక్షణకు ఐదో తరగతి/ఆపైన విద్యార్హత కలిగి ఉండాలని, బ్యూటీషియన్ శిక్షణకు ఎనిమిదో తరగతి పాస్/ఫెయిల్ అయిన మహిళలు అర్హులని,వయస్సు 18 నుండి 35 ఏళ్ల లోపు ఉండాలని, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ శిక్షణకు ఎనిమిదో తరగతి పాస్/ఫెయిల్ అయిన పురుషులు వయసు 18 నుండి 35ఉండాలని, తేనెటీగల పెంపకం శిక్షణకు ఆసక్తి గల యువత, ఆసక్తి గల రైతులు, స్త్రీలు/పురుషులు 18 నుండి 35 ఏళ్లు వయసు కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఆసక్తిగల నిరుద్యోగ గిరిజన యువత, రైతులు, విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ జిరాక్స్, రేషన్ కార్డ్/ఉపాధి హామీ బుక్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ పత్రాలు, రెండు ఫొటోస్ తో ఈ నెల 18న ఉదయం 9 గంటలకు ఐటిడిఏ భద్రాచలం యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు కౌన్సిలింగ్ కి హాజరు కావాలని కోరారు. పూర్తి సమాచారం కొరకు 6302608905, 8143840906 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారాణికి మంత్రులు రాక..



**నిడమనూర్ అక్టోబర్ 14 జనంసాక్షి :** నిడమనూరు ,త్రిపురారం వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం ఈ నెల 16న నిర్వహించినట్లు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 బుధవారం నిడమనూరు మండలంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న మార్కెట్ చైర్మన్ ,వైస్ చైర్మన్ డైరెక్టర్ ల ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, నల్గొండ జిల్లా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి లు ముఖ్యఅతిథిలుగా పాల్గొననున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి నిడమనూరు, త్రిపురారం మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు ,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల యూత్ కాంగ్రెస్ నాయకులు , పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# శ్రీ వాసవి మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే బాలు నాయక్

**కొండమల్లేపల్లి, అక్టోబర్ 14 ( జనంసాక్షి ) :**
దేవి శరన్నవరాత్రుల ముగింపు వేడుకల సందర్భంగా శ్రీ అష్టలక్ష్మి శ్రీ చక్ర శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ కొండమల్లేపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విజయదశమి దేవి శరన్నవరాత్రి వేడుకలు ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించినందుకు ఆర్యవైశ్య కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. అమ్మవారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం దేవీ నవరాత్రుల ముగింపు వేడుకల ఊరేగింపులో ఆర్యవైశ్య సోదరులు భక్తులతో కలిసి పూలరథంతో తయారుచేసిన అమ్మవారి ప్రత్యేక వాహనం వెంట ఎమ్మెల్యే బాలు నాయక్ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులందరితో కలిసి కాసేపు కోలాటాలు వేశారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో ఆలంపల్లి నరసింహ, పానుగంటి మల్లయ్య, నాయిని మాధవరెడ్డి, డాక్టర్ దూదిపాల వేణుధర్



రెడ్డి, ఎంపి సిరాజ్ ఖాన్, ఉట్కూరి వేమన్ రెడ్డి, పసునూరి యుగేందర్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, కుంభం శ్రీనివాస్ గౌడ్, గంధం సురేష్, కోట్ల జగదీష్ పటేల్, కొర్ర రామ్ సింగ్, కిన్నెర హరికృష్ణ, వూరె జనార్ధన్, సముద్రాల ధనయ్య, దాచేపల్లి నరేందర్, కర్నాటి శ్రీనివాస్, మిర్యాల శ్రీనివాస్, జిన్నం రామ్మూర్తి, నీలా లక్ష్మయ్య, ఆకుతోట లక్ష్మీనారాయణ, చందా ధనుంజయ, ఆలంపల్లి రాములు, గుమ్మడవెల్లి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి రూ 65000 విరాళం అందజేత

ఆలయ నిర్మాణానికి పులి మామిడి నర్సిరెడ్డి ఆర్థిక సాయం అందజేత

దైవానుగ్రహంతోనే అందరు మానసిక, ఆయువు, ఆరోగ్యం, అభివృద్ధి పొందుతారు

మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్

**మర్రిగూడ, అక్టోబర్14,( జనంసాక్షి )**
కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి రూ 65000 విరాళం అందజేత, మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కంఠ మహేశ్వరస్వామి దేవాలయం నిర్మాణానికి ఖర్చుల నిమిత్తం యరగండ్లపల్లి గ్రామానికి చెందిన రామదాసు శ్రీనివాస్ తండ్రి వెంకటేష%శీ% 10,000 రూపాయలు మరియు పులి మామిడి నర్సిరెడ్డి తండ్రి ముత్యం రెడ్డి మరియు ఎదుదొడ్ల కృష్ణ రెడ్డి తండ్రి బల్ రెడ్డి 55000 రూపాయలు ఆలయ నిర్మాణానికి విరాళంగా ఇవ్వడం జరిగింది, గ్రామ గౌడ కుల సంఘం సభ్యులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్, మాజీ సర్పంచ్ లు అశోక్ రెడ్డి, వెంకటయ్య , ముద్దం శీను, గౌడ సంఘం సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
వచ్చే ఏడాది మార్చిలో జరిగనున్న వరంగల్ ఖమ్మం నల్లగొండ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో అర్హత గల ఉపాధ్యాయులు తమ ఓటును నమోదు చేసుకునేందుకు ఏపీయుఎస్, టీపీయుఎస్ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు తీకుళ్ళ సాయిరెడ్డి సోమవారం జిల్లా కేంద్రంలో సర్వీస్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేటలోని వాణిజ్య భవన్ సెంటర్ సమీపంలో గల సాయికృష్ణ నెట్ సెంటర్ లో ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులు అందరూ ఉచితంగా సేవలను పొందవచ్చని తెలిపారు. దరఖాస్తు ఫారం 19, సర్వీస్ సర్టిఫికెట్ పైన ప్రధానోపాధ్యాయులు లేదా ప్రిన్సిపాల్ సంతకం చేసిన కాపీ, ఓటరు ఐడి, ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో తీసుకొచ్చి సర్వీస్ సెంటర్ లో ఇస్తే వెంటనే ఓటు హక్కును నమోదు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామ్మూర్తి, వారణాసి నర్సింహామూర్తి, కాసార్ల వెంకటరెడ్డి, ఉపేందర్ రెడ్డి, వేణు, కొత్తపెల్లి నవీన్ రెడ్డి, భగవాన్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి సంపూర్ణ మద్యపాన నిషేధం గ్రామంగా వెలసిన గట్టికల్లు

**అక్టోబర్14,(జనంసాక్షి)**
నాలుగు దశాబ్దాలు గా సమస్యాత్మక గ్రామంగా అధికారుల రికార్డుల లో నమోదైన గట్టికల్లు గ్రామం, ఐక్యతకు, శాంతికి మారుపేరు అని నిరూపిస్తూ..సంపూర్ణ మద్యపాన నిషేధ గ్రామంగా సోమవారం వెలసింది. అన్ని రాజకీయ పార్టీలు యువజన సంఘాలు మహిళా సంఘాల ఆద్వర్యం లో గాంధీ జయంతి సందర్బంగా ఈనెల 2న ప్రారంభించిన మద్యపాన నిషేధ అమలు కోసం ఏకమయ్యారు.ం మద్యం మహమ్మారితో ఎన్నో కుటుంబాలు ఆగమయ్యాయని ఊరంతా ఒక్కటై ఉద్యమించిన గట్టికల్లు గ్రామం 12రోజుల్లో అధికారుల సహకారం తో నేటి నుండి సంపూర్ణ మద్యపాన నిషేధ గ్రామంగా రూపు దిద్దుకుంది. గ్రామం లో మద్యం అమ్మినా తాగినా 25000/- రూపాయల జరిమానా మద్యం అమ్మకాలు జాడ చెప్పిన వారికి 2500/- బహుమానం అని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ ఉద్యమానికి సహకారం అందించిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంకి, సూర్యాపేట ఎక్సైజ్ సిబ్బందికి, ఆత్మకూర్ ఎస్ మండల పోలీస్ సిబ్బందికి, గ్రామపంచాయతీ కార్యదర్శి కి, గ్రామపంచాయతీ సిబ్బంది మీడియా మిత్రులకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉద్యమానికి ఎలాంటి వివాదాలు లేకుండా స్వతహాగా మద్యం అమ్మకాలు బంద్ చేసిన బెల్ట్ షాపుల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# జాతీయ స్థాయి చెస్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో నిర్వహించబడుతున్న శ్రీసాయి చెస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు జిల్లేపల్లి తనయ్, బామర్ లక్షిత్, జ్యోతుల రిషికృష్ణ, గడ్డం జై సాకేత్ లు ఈ నెల 4 నుండి 10 వరకు హైదరాబాదులోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన జాతీయస్థాయి చెస్ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా కోచ్ సాయికుమార్, కోచింగ్ సెంటర్ నిర్వాహకులు జిల్లేపల్లి జానయ్య విద్యార్థులను అభినందించారు. అనంతరం జానయ్య మాట్లాడుతూ చెస్ ఆడటం ద్వారా విద్యార్థుల్లో మేధాశక్తిని పెంపొందుతుందని అన్నారు. నేటి విద్యార్థులు మొబైల్ ఫోన్లకు అంకితం కాకుండా వారి దృష్టిని మళ్లించడానికి చెస్ దోహదం చేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలు మొబైల్ ఫోన్లకు అలవాటు కాకుండా ఉండాలంటే వారిని ఆటల వైపు మళ్ళించాలని సూచించారు.

# మాజీ ఎమ్మెల్యే ఓంకార్ వర్ధంతి సభను జయప్రదం చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ఎంసిపిఐయు వ్యవస్థాపక నాయకులు, మాజీ ఎమ్మెల్యే, వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులు మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహం దగ్గర ఓంకార్ వర్ధంతి సభ కరపత్రాలను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఆత్మకూర్ (ఎస్) మండలం ఏపూరి గ్రామంలో జన్మించిన ఓంకార్ 14 ఏళ్ల వయసులోనే భూస్వాములు, నాటి నైజాములకు వ్యతిరేకంగా దోపిడి, వెట్టిచాకిరి, బానిసత్వం, మహిళలపై సాగుతున్న దారుణ ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారని తెలిపారు. ఆ పోరాటాలలో భూస్వాముల భూములను పేద ప్రజలకు పంచి దున్నేవానికి భూమి కావాలని పోరాడిన మహా నాయకుడని కొనియాడారు. ఈ నెల 17న నర్సంపేట తాలూకా మచ్చాపురంలో నూట ఇరవై ఐదు అడుగుల స్తూపం వద్ద ఓంకార్ వర్ధంతి సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం



చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న, జిల్లా కమిటీ సభ్యులు మొరపాక ఉగ్రయ్య, ఏఐఎఫ్డిఎస్ జిల్లా నాయకులు నూక పొంగు వైభవ్, శబరి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..

# అన్నమయ్య కిచెన్ ను సందర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం

**భద్రాచలం, అక్టోబర్ 14 (జనంసాక్షి):**
పట్టణంలోని దత్తా రెసిడెన్సిలో దసరా పండుగ నాడు అన్నమయ్య కిచెన్ (రెస్టారెంట్) ప్రారంభమైంది.



సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే వెంకటరావు హొటల్ అన్నమయ్య కిచెన్ ని సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు బల్లా రాంబాబు, ఎమ్మెల్యే వెంకటరావుని శాలువతో సత్కరించి స్వాగతం పలికారు. నిర్వాహకులకు ఎమ్మెల్యే వెంకటరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోద నగేష్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలుచేయాలి

- కేరళ తరహాలో 14రకాల నిత్యవసర వస్తువులు అందించాలి
- ఐద్వా జిల్లాసహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన




వేములపల్లి, అక్టోబర్ 14 (జనంసాక్షి):

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం -ఐద్వా వేములపల్లి మండల మహా సభనుసోమ వారంమొల్క పట్నం గ్రామంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. మహా సభకు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి మహిళ ప్రతినిధులు హాజరయ్యారు.మండల మహాసభలో అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం -ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇస్తానన్న మహిళా భరోసా 2500 రూపాయలు వెంటనే అమలు చేసి ఆర్టీసీ ఉచిత ప్రయాణం సఫీగా సాగేందుకు బస్సుల సంఖ్యను పెంచాలన్నారు.కేరళ తరహాలో తెలంగాణ రాష్టంలో రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.డ్వాక్రా మహిళా సంఘాలకు రూ. 10లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు సభ్యుడి నుంచి ఎంపీపీ, జడ్పిటిసి, జిల్లా పరిషత్ చైర్మన్ వరకు, పట్టణాల్లో కౌన్సిలర్ నుంచి కార్పొరేషన్ చైర్మన్ వరకు మహిళలకు 33శాతం రిజర్వేషన్ అమలు చేసిన తరువాతే ఎన్నికలు జరిపించాలన్నారు.

అనంతరం ఐద్వా వేములపల్లి నూతన మండల కమిటీఅధ్యక్షరాలుగా పొదిల లక్ష్మమ్మ, కార్యదర్శిగా అనిరెడ్డి మాధవి,లతో పాటు సభ్యులుగా ఆదిముళ్ళ. ఇందిరమ్మ, మేడం.ఈరమ్మ,ఏలగబోయిన సరిత, పుట్టల సువర్ణ. మేకల నాగమ్మ,మక్తాల సైదమ్మ,మాణిక్యమ్మ,కలమ్మ, కళావతి, లింగమ్మ లను ఎన్నుకున్నారు.నూతన ఐద్వా మండల కమిటీతో పాటు మరో ఐదుగురు సభ్యులను కోఆప్షన్ సభ్యులుగాఎన్నుకోవడం జరిగిందని పాదూరి గోవర్ధన తెలిపారు.

# వాసవి, వనితా క్లబ్బుల గవర్నర్ గా రాచకొండ విజయలక్ష్మీ



**నేరేడుచర్ల,అక్టోబర్ 14 (జనంసాక్షి):**
వాసవి, వనితా క్లబ్బుల గవర్నర్ గా 2025 సంవత్సరానికి నేరేడుచర్లకు చెందిన రాచకొండ విజయలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సోమవారం తెలిపారు. వాసవి క్లబ్ అంతర్జాతీయ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ, మాజీ గవర్నర్ వంగవీటి గురుమూర్తి ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు.మట్టపల్లిలో నిర్వహించిన ఎన్నికలలో ఒక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ప్రస్తుతం వైస్ గవర్నర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న విజయలక్ష్మి గతంలో మొదటి నేరేడుచర్ల వనిత క్లబ్ అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు నిర్వహించి అనంతరం జోన్ చైర్మన్ గా రీజియన్ చైర్మన్ గా ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా డిస్ట్రిక్ట్ క్యాబినెట్ కోశాధికారిగా వికాస తరంగిణి నేరేడు జిల్లా శాఖ అధ్యక్షురాలిగా, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షురాలు గా జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. ఆమె గవర్నర్ గా ఎంపిక కావడం పట్ల స్థానిక ఆర్యవైశ్య సంఘం, వాసవి, వనితా క్లబ్బులు హర్షం వ్యక్తం చేశాయి.

# పెండింగ్ లోస్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

- పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి ప్రయివేటు ఇంటర్,డిగ్రీ,పిజి కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి సమ్మె విరమింపచేయాలి: ఎస్ఎఫ్ఐ డిమాండ్
- ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్




**నల్లగొండటౌన్, అక్టోబర్ 14( జనంసాక్షి):**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో ముఖ్య భూమిక పోషించిన పేద మధ్యతరగతి విద్యార్థులకు గత బిఆర్ యస్ ప్రభుత్వం స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు .కావునా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేద మధ్యతరగతి విద్యార్థుల పక్షాన నిలబడి వారి చదువులు ముందు పోవాలంటే గత పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తన వద్దనే వుంచుకున్న విద్యాశాఖ ను పటిష్టం చేయడానికి ఎవరి మీద నమ్మకం లేక నావద్దనే వుంచుకున్నాను చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ కు ఇంటర్, డిగ్రీ, పిజి, బిటెక్ ఇతర కోర్సుల కళాశాలలో చదివే విద్యార్థుల గోడు ప్రభుత్వాలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందు పోవాలంటే ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి కీ ఆర్టిఎఫ్, ఎంటీఎఫ్ పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేస్తే విద్యార్థుల జీవితాలతో వెలుగులు నిండుతాయి అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా అన్ని యూనివర్సిటీ పరిధిలో ని ప్రయివేటు కళాశాల యాజమాన్యాలు సమ్మె నోటీసు ఇచ్చిన ప్రభుత్వం లో గాని విద్యా శాఖ అధికారులకు కాని చీమ కుట్టినట్లు లేదని అన్నారు.తక్షణమే విద్యా శాఖ అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం ప్రయివేటు కళాశాల లో యాజమాన్యాలతో చర్చలూ జరిపి స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి సమ్మె విరమింపచేయాలని కోరడం జరిగింది.ప్రస్తుతం డిగ్రీ విద్యార్థి సెమిస్టర్ పరీక్షలు వస్తున్న నేపథ్యంలో సమ్మె తో తరగతులు నడవకుండా పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు కోల్పోయే ప్రమాదం వున్నది తక్షణమే వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం చేయాలని కోరారు.ప్రభుత్వం పంతాలకు పట్టింపులకు పోయి పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే ఈ ప్రభుత్వానికి కూడా గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని విద్యార్థుల తో పెట్టుకున్న ప్రభుత్వాలు బ్రతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దని హెచ్చరించారు.లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ను సమికరించి ఆందోళన లకు పిలుపు నివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. ఈసమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకురాలు స్పందన ,పావని ,కిరణ్ , నవదీప్,సాయి, జెలేందర్,మున్నా సన్నీ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

తుంగతుర్తి అక్టోబర్ 14 (జనంసాక్షి) :
తుంగతుర్తి మండల కేంద్రంలో తూర్పు బజారుకు చెందిన శివాలయం పూజారి పాలకుర్తి వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యానికి గురై మరణించాడు. దీంతో విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం పంపించగా సోమవారం టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మృతుడి కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్. టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుణిగంటి సంతోష్. తడక మల్ల రవికుమార్. బొంకూరి మల్లేష్. గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మాన్య నాయక్ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరం నాగేశ్వరరావు నాయక్



**కొండమల్లేపల్లి అక్టోబర్ 14 (జనంసాక్షి )**
ఇటీవల కాలంలో గుండెపోటు మరణాలు ఎక్కువయ్యాయి. అప్పటి వరకు సంతోషంగా ఉన్నవారు ఆకస్మాత్తుగా హార్ట్ ఎటాక్‌కు గురై ప్రాణాలు కోల్పోతు రున్నారు. నడుస్తూ.. నవ్వుతూ.. ఆడుతూ.. పాడుతూ.. పని చేసుకుంటూ ఇలా ఉన్నట్లుంటి కుప్పకూలుతున్న ఘనటలు అనేకం జరుగుతున్నాయి. తాజాగా మండల కేంద్రంలోని ఆంగోత్ తండా గ్రామ పంచాయతీలోని మేగ్య తండాకు చెందిన ఆంగోతు మాన్య నాయక్ (49) ఆదివారం నాడు గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నాడు.అంగోతు మాన్య నాయక్ అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని కొండమల్లేపల్లి మండల విద్యాధికారి నాగేశ్వరరావు నాయక్ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## న్యూ అరబిందో డిగ్రీ కళాశాల నిరవధిక బంద్

**నేరేడుచర్ల,అక్టోబర్ 14 (జనంసాక్షి) :**
ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో తెలంగాణలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలలు సోమవారం నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో టీపీడీపీఎంఎ ఆధ్వర్యంలో నిరవధిక బంద్ కు పిలుపునిచ్చాయి. అందులో భాగంగా స్థానిక అరబిందో డిగ్రీ కళాశాలను బంద్ చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో దాదాపుగా ప్రత్యక్షంగా పరోక్షంగా 50 వేల ఎంప్లాయిస్ కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రైవేటు కళాశాలలు, విద్యార్థులు యాజమాన్యాలు కీలక భూమిక పోషించినట్లు తెలిపారు. తెచ్చుకున్న రాష్ట్రంలో కళాశాలలు మూతపడే పరిస్థితి రావడం దారుణమన్నారు.ప్రభుత్వం వెంటనే ఫీజు బకాయిలు చెల్లించే వరకు డిగ్రీ కళాశాలలు నిరవధిక బంద్ ను విరమించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, లింగారెడ్డి, ఆంజనేయులు, సతీష్, శ్రీధర్ శ్రీనివాస చారి,నాగ ప్రసాద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# టియుసిఐ లో ఐఎఫ్టియు విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం టౌన్, అక్టోబర్ 14, (జనంసాక్షి) :** ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గంపై దాడి తీవ్రతరం అవుతుందని ఆయా దేశాల ఆర్థిక సంక్షేమాల పర్యావసనాలలో శ్రమ శక్తులపైనే తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయని ఐఎఫ్టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కే శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్ లో అక్టోబర్ 20న జరిగే విలీన సభ హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాల సైతం పాలకవర్గాలు ప్రజలపై కార్మికులపై దోపిడిని అణచివేత ను పెంచుతున్నాయని గ్లోబలికరణ ప్రపంచీకరణను ప్రైవేటీకణాల తర్వాత యాజమానులు కంపెనీ ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నాయి. కార్మికులు ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వానికి కాకుండా కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ పద్ధతిలో నియమించుకుంటున్నారు. ఈ స్థితిలో కార్మికులు ఐక్య ఆందోళన నిర్వహించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది అని ఈ దృష్ట్యా గత 40 సంవత్సరాల్లో ఐఎఫ్టియు కింద అనేక కార్మిక పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను కాపాడుకున్నటువంటి స్థితి ఉన్నది దేశవ్యాప్తంగా కార్మికుల్ని ఐక్యం చేసి కార్మిక హక్కుల కోసం పోరాడవలసిన బాధ్యత ఉన్నది కాబట్టి రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న టియుసిఐలో ఐఎఫ్టియు విలీనం జరుగు తుంది. అని అక్టోబర్ 20న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ లో జరుగు ఈ వీలిన సభలో కార్మిక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది. ఉద్యమానికి ఈ విలీన సభ ఎంతో ఉపయోగా పడుతుందని వారు అన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఖమ్మం ఏరియా అధ్యక్షులు మొలకలపల్లి. లక్ష్మీనారాయణ, నాయకులు బొమ్మకంటి. రమేష్, పెరబోయిన. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పాత సిపిఎం ఆఫీస్ రోడ్‌ను
# వన్ వే చేయండి
### ట్రాఫిక్ ఏసీపీ కి సిపిఎం వినతి



**ఖమ్మం, (జనంసాక్షి):** పాత బస్టాండ్, రైల్వే స్టేషన్, కమాన్ బజార్ వెళ్లటానికి ప్రధాన రోడ్ గా పాత సిపిఎం ఆఫీస్ రహదారి వుంది అని, నిత్యం వేలాది వాహనాలు ఈ రోడ్ మీద వెళ్ళటం ఫలితాంగా ట్రాఫిక్ జామ్ అవుతుంది అని కావున వెంటనే వన్ వే గా చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ మాట్లాడుతూ పాత సిపిఎం పార్టీ ఆఫీసు లైన్ లో ప్రధానమైన హాస్పిటల్స్ వున్నాయి అని, చిన్న రోడ్ కావడంతో ద్విచక్ర వాహనం మీద వాహనదారులు వెళ్లటానికి కూడా తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఆందోళన వ్యక్తం చేశారు. అంబులెన్సు లకు కూడా ఇబ్బందులు ఏర్పడి ఒక్కో సందర్భంలో పేషెంట్ల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది అని తెలిపారు. ఎన్ ఎస్ టి రోడ్ మీద నుంచి వచ్చే ప్రతి వాహనం ఈ రహదారి మీదుగా రావడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం అవుతుంది అని పేర్కొన్నారు. వెంటనే ఈ రోడ్ పై వన్ వే ఏర్పాటు చేయాలని తద్వారా కొంత మేరకు అయినా ట్రాఫిక్ తగ్గించ వచ్చు అని సూచించారు. అవకాశం వుంటే వైరా రోడ్ ట్రాఫిక్ పోలీస్ నుంచి డైరెక్టర్ గా సిగ్నల్ పెడితే పాత బస్టాండ్, రైల్వే స్టేషన్ కు వెళ్ళే వాహనాలు ట్రాఫిక్ పోలీస్ మీదుగా వెళ్ళితే సిపిఎం పాత ఆఫీస్ పై ట్రాఫిక్ తగ్గించవచ్చు అని తెలిపారు. నగరంలో పలు చోట్ల ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గించడం కోసం ప్రయత్నాలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పాత సిపిఎం ఆఫీస్ రోడ్ లో త్వరలో వన్ వే పెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, ఉపేందర్, భద్రం, బి. సాగర్, గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# డి టి ఆర్ వో ఎఫ్ ఆర్ (ఎఫ్ ఎ సి) గా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీనారాయణ

**భద్రాచలం, అక్టోబర్ 14 (జనంసాక్షి):** ఐటీడీఏ కార్యాలయంలోని అటవీ హక్కు చట్టం విభాగంలో డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ (ఎఫ్ ఏ సి) గా ఎం. లక్ష్మీనారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కొత్తగూడెంలోని తహసిల్దార్ కార్యాలయం లో సీనియర్ సహాయకులు (ఎలక్షన్) విభాగంలో విధులు నిర్వహిస్తూ, కొత్తగూడెం తహసిల్దార్ వారి ఉత్తర్వుల మేరకు డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ గా విధులలో చేరి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ ఓ ఎఫ్ ఆర్ విభాగంలోని సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.





# అన్నదానం మహాదానం
## ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాచలం, అక్టోబర్ 14 (జనంసాక్షి):** అన్నదానం మహాదానమని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. సోమవారం పట్టణంలోని కొత్తపేట కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీదేవి శరన్నవరాత్రి మహెూత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదగా అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యేని కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎండి నవాబ్, నర్రా రాము, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, జమిర్, కమిటీ సభ్యులు ప్రభుత్వ హాస్పటల్ సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణ, సురేష్, ఆకుల రామకృష్ణ, కాలనీ యూత్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకార సొసైటీలో అక్రమాలు పట్టించుకోని అధికారులు

**పాలేరు అక్టోబర్. (14) జనంసాక్షి:** పాతర్లపాడు. మత్స్యకార. సొసైటీలో అక్రమాలు జరుగతున్నాయని అధికారులకు. చెప్పిన పట్టించు కోవడం లేదు అని. సభ్యులు ఆరోపించుచున్నారు సభ్యులు. మాట్లాడుతూ సొసైటీలో సభ్యత్వం కోసం 5100రూపాయలు తీసుకున్నారు అలా 30మంది తీసుకున్నారు. సొసైటీలో మొత్తం 55మంది. సభ్యులు వున్నారు పేరుకే ఈ 30మంది సభ్యులుగా చలామణి. వీరికి ఎలాంటి కార్యక్రమాలలో వీరితో సంబంధం. లేకుండా. ఓక పది మంది. సభ్యులు అజమాయిషీ తో 2022నుండీ. 2026వరకు చెరువును లీజుకు ఇచ్చారు. గత. పది సంత్సరాలనుండీ లీజుకు. నడుస్తున్న. చెరువు ప్రభుత్వం ఇచ్చే. చేప. పిల్లలను కూడా లీజు ధారునికి 30000. అమ్ముకుంటున్నారు లీజు. ధారు. ఎంతకూ లీజు. తీసుకున్నది తెలవదు కనీసం. చెరువు దగ్గరకు కూడా రానివ్వరు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం రావడం. లేదు అధికారులకు. ఎన్నిసార్లు. చెప్పిన. పట్టించుకోవడం లేదు అని వాపోతున్నారు ఈ కార్యక్రమంలో. చింతల. వెంకన్న. కోతుల రాంబాబు కోతుల. అనిల్చెన్నబోయిన ఏకయ. రాములు హరీష్. తదితరులు పాల్గొన్నారు .

# విద్యుత్ శాఖ ఏడీఈ కి వీడ్కోలు - స్వాగత సత్కారం

### ముదిగొండ ప్రస్తుత విద్యుత్ శాఖ ఏడీఈగా బి.రామకృష్ణారావు
### గతంలో పని చేసిన బి.బీంసింగ్ పెనుబల్లికి బదిలీ





**ముదిగొండ, అక్టోబర్ 14, (జనంసాక్షి):** విద్యుత్ శాఖ లో బదిలీల సందర్భంగా ముదిగొండ ఏడీఈగా పని చేస్తున్న బి. బీంసింగ్ కి పెనుబల్లి ఏడీఈగా బదిలీ కావడం జరిగింది వారి స్థానంలో వైరా ఏడీఈగా పనిచేస్తున్న బి. రామకృష్ణా రావు సోమవారం విద్యుత్ శాఖ ముదిగొండ ఏడీఈగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది మరియు పలువురు వచ్చి ఏడీఈని మర్యాద పూర్వకంగా కలిసి వారికి పూల బొకేలు ఇచ్చి వారిని శాలువాతో సత్కరించి ఆహ్వానిం చడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఏడీఈ రామకృష్ణారావు మాట్లాడుతూ ముదిగొండ మండల ప్రజలకు, రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ విద్యుత్ అంతరాయాలు, సమస్యలు లేకుండ చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ బీ భీంసింగ్, కిరణ్ చక్రవర్తి, ఏఈ మేకపోతుల శ్రీనివాస్, వి. నారాయణ, కే. రామారావు మరియు ఎస్. రామారావు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీవో పవర్ గా బాధ్యతలు స్వీకరించిన టీ వేణు

**భద్రాచలం, అక్టోబర్ 14 (జనంసాక్షి):** భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని విద్యుత్ శాఖ విభాగంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (పవర్)గా టి వేణు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పట్టణంలోని విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ లో ఏడిఈ ఆపరేషన్లో విధులు నిర్వహిస్తూ విద్యుత్ శాఖ సిఎండి వరుణ్ రెడ్డి ఐఏఎస్ వరంగల్ వారి ఉత్తర్వుల మేరకు ఏపిఓ పవర్ గా విధులలో చేరారు. అనంతరం సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, విద్యుత్ విభాగం ఏ ఈ మునీర్ పాషా, చలపతి, సుమన్ తదితరులు ఏపీవో పవర్ కు అభినందనలు తెలిపారు.



# కానిస్టేబుల్ సాగర్ కుటుంబానికి న్యాయం చేయాలి

- జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రం అందజేసిన సేవాలాల్ సేన జిల్లా కమిటీ

టేకులపల్లి, అక్టోబర్ 14 (జనం సాక్షి): డిపార్టుమెంటు లోని కొందరి వేధింపులు మూలంగా ఆత్మహత్యకు పూనుకొని చికిత్స పొందుతూ మృతి చెందిన కానిస్టేబుల్ భూక్య సాగర్ కుటుంబానికి న్యాయం చేయాలని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరగవలసిన ఎస్పీ ఆఫీసు ముట్టడిని విరమించుకొని ఎస్పీని సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. భూక్యా సాగర్ మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, భార్యకు గ్రూప్-2 ఉద్యోగం ఇవ్వాలని, వారి పిల్లలకు ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వాలని, ఏదైతే భూక్య సాగర్ నాయక్ తన వాంగ్మూలంలో ప్రస్తావించిన పేర్లను పరిగణలోకి తీసుకొని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, పీడీ యాక్ట్ కేసు పెట్టి వారిని కఠినంగా శిక్షించాలని సేవలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, సేవలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ ప్రేమ్చంద్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, సేవా లాల్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు శీను నాయక్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్, రాష్ట కార్యదర్శి భూక్యా శీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్, ఇల్లందు మండల అధ్యక్షుడు వాంకుడు రమేష్ నాయక్, బూర్గంపాడు మండల అధ్యక్షులు సపావట్ సీతారాం నాయక్, బూర్గంపాడు ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, రైతుసేన అధ్యక్షులు బద్రు నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేష్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు ధరం సోత్ పవన్ కళ్యాణ్ నాయక్, జూలూరుపాడు మండలాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపుదాడి

- పోలీసుల అదుపులో ఏడుగురు

ములకలపల్లి, అక్టోబర్ 14 జనంసాక్షి: పేకాట స్థావరంపై ములకలపల్లి పోలీసులు సోమవారం మెరుపుదాడిచేశారు. దీనికి సంబంధించి ఎస్సై కిన్నెర రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని విజయపురి కాలనీలో పేకాట స్థావరంపై పక్కా సమాచారంతో ఎస్సై తన సిబ్బందితో కలిసి - దాడిచేశారు. ఈ దాడిలో ఏడుగురు పేకాట జూదరుల (కొయ్యల వీరయ్య, కన్నెబోయిన శివ, బేబినేని మునిరాజు, కొయ్యల చిన్నయ్య, యలమంద కోటనల్లి, ఈశ్వరయ్య, కన్నె ప్రభాకర్) ను పట్టుకొని వారి వద్ద నుంచి రూ.1900 నగదు, 52 పేకముక్కలను స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆల్ పెన్షనర్స్ కార్యాలయంకు బీరువా వితరణ



భద్రాచలం అక్టోబర్ 14 (జనం సాక్షి): పట్టణం లోని ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ కార్యాలయముకు పట్టణానికి చెందిన దివంగత కొంటూ లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం వారి సతీమణి కొంటు లక్ష్మి, వారి కుమారుడు కొంటూ సురేందర్ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ కార్యాలయమునకు గోద్రెజ్ బీరువాని వారిద్దరి చేతుల మీదుగా అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు కేఎస్ఎల్వీ ప్రసాద్ డి కృష్ణమూర్తి సుబ్బయ్య చౌదరి శివప్రసాద్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాళం సత్యనారాయణ, డి వెంకటేశ్వర్లు, ఎస్ రాజబాబు, పూర్వ ప్రధాన కార్యదర్శి బి కోటయ్య, ఐలయ్య, బి రాజు, యాద రామ్మోహనరావు, నందికొండ వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పందిళ్ళపల్లి టు మత్కేపల్లి డొంక రోడ్డును పరిశీలించిన పంచాయతీ శాఖ అధికారులు

పది రోజుల్లో బీటీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం: డిఈ శ్రీనివాసరావు



చింతకాని , అక్టోబర్14 (జనం సాక్షి) చింతకాని మండల పరిధిలోని పందిళ్ళపల్లి టు మత్కేపల్లి గ్రామానికి మరియు పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన మున్నేరు నది పక్కన ఉన్న శివాలయం కు మరియు మత్కేపల్లి గ్రామం మున్నేరు నది పక్కన ఉన్న కొత్త వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మాణం కొరకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క 8 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది.ఈ డొంక రోడ్డును పంచాయతీరాజ్ శాఖ అధికారులు డిఈ శ్రీనివాస రావు మరియు ఏఈ రాంబాబు పరిశీలించారు. డొంక రోడ్డు బీటీ రోడ్డుగా మార్చడానికి నిధులు మంజూరు చేసినందుకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కకి, నిధులు మంజూరు చేయించుటకు సహకరించిన మల్లు నందిని భట్టి విక్రమార్క కి మరియు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు కి పందిళ్ళపల్లి, మత్కేపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు.

# కుల గణన పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- బీసీ నేత ధనుంజయ నాయుడు



**హుజూర్ నగర్, అక్టోబర్ 14 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టాలన్న సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. సోమవారం హుజూర్ నగర్ లోని సిపిఐ కార్యాలయం అనుమాల లింగయ్య భవన్ లో వారు మాట్లాడుతూ కులగణన చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 18 జారీ చేయడం అనేది బీసీల విజయంగా భావిస్తున్నామని, గత అనేక దశాబ్దాల కాలంగా బీసీ కుల గణన చేపట్టి జనాభా దామాషా పద్దతుల్లో ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ రిజర్వేషన్ తో పాటు బడ్జెట్లో కూడా అంతే నిష్పత్తిలో నిధులు కేటాయించాలని పలు బీసీ సంఘాలు విభిన్న రూపాల్లో ఆందోళన చేసిన ఫలితంగా ఇది సాధ్యమైంది ఆయన అభిప్రాయపడ్డారు. గత సంవత్సరం జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు బీసీలంతా సానుకూలంగా స్పందించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారని ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ బీసీ కుల గణన చేసేందుకు ముందుకు రావడాన్ని స్వాగతిస్తూ పలు బీసీ సంఘాల తరపున ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

1931 తర్వాత ఇప్పటివరకు జరిగిన జన గణనలన్ని ఆర్థిక, సామాజిక ఘణనలే కానీ సమగ్రంగా కులాల జనాభాను శాస్త్రీయంగా లెక్కించలేదని, ప్రజల నుండి వస్తున్న కులాల వారి జన గణన డిమాండ్ కు ప్రభుత్వం అంగీకరించి ముందుకు రావడం అభినందనీయమని, ప్రతిపక్ష పార్టీగా బిజెపి ఉన్నప్పుడు లోక్ సభలో కుల గణన చేపట్టాలని నానా యాగి చేసిందని, అధికారం లోకి పది సంవత్సరాలు దాటినప్పటికీ ఏకాభిప్రాయ సాధన తో వాయిదా వేస్తూ వస్తుందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనకు ముందుకు వస్తే.. కుల గణన ఓ నాటకం అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ బాధ్యతారహిత్యగా మాట్లాడడాన్ని ఖండించారు. బిజెపి పార్టీ పచ్చి బీసీ వ్యతిరేక పార్టీ అని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు మామిడి నరసయ్య, అంజయ్య పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను శాసనమండలిలో ప్రస్తావిస్తా

- టీఎస్ యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ఉపాధ్యాయ, విద్యారంగ, సామాజిక సమస్యలపై శాసనమండలిలో ప్రస్తావిస్తానని నల్లగొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ టీఎస్ యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షులు ఎన్.సోమయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఎమ్మెల్సీగా పనిచేసిన పీరియడ్ లో సామాజిక స్పృహ గల సంఘంగా యుటిఎఫ్ తో కలిసి నల్లగొండ జిల్లాలో యురేనియం తవ్వకాల గూర్చి శాసనమండలలో ప్రస్తావించానని,పాఠశాలల్లో పరిశుభ్రత నిర్వహణకు, పారిశుధ్య కార్మికుల కోసం పదేపదే ప్రస్తావించడం వలన వారి నియామకం జరిగిందని తెలిపారు.శాసనమండలిలో క్రమం తప్పకుండా హాజరై ఉపాధ్యాయ సమస్యలను ప్రస్తావిస్తున్నానని ,అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక తరగతులు ప్రవేశపెట్టే విధానాన్ని కౌన్సిల్లో వ్యతిరేకించానని తెలిపారు.ఉపాధ్యాయ ఉద్యమం బలంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణ రాష్ట్రంలో విలీనం చేయాలని ,ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ,రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్సిలో 30శాతం పెరుగుదలలో తన కృషి ఉందని చెప్పారు.కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం బేసిక్ పే అమలుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.రాములు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డిఏలను వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్ కుమార్,రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.యాకయ్య,జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య,జిల్లా కార్యదర్శులు ఆర్.దామోదర్, ఎన్.నాగేశ్వరరావు, రమేష్, లాలు,పాండురంగా చారి, ఆడిట్ కమిటీ కన్వీనర్ సాంబయ్య, సభ్యులు జనార్ధన్ రావు, శ్రీను, శ్రీనివాసరావు, శ్రీనయ్య, శోభ, అభినవ్,ఆనంద్,వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్ లో వున్న ఫీజు రియంబర్స్ మెంట్ & స్కాలర్ షిప్ వెంటనే విడుదల చేయాలి

## బీజేవైఎం మండల అధ్యక్షులు సతీష్ నాంపల్లి



**నాంపల్లి, అక్టోబర్ 14 (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లను విడుదల చేయాలని భారతీయ జనతా యువమోర్చ మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ విడుదల చేయని కారణంగా దాదాపు 7500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం కావస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. డిగ్రీ, పి,జీ,ఇంజనీరింగ్ పూర్తి చేసిన వేలాదిమంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్లు ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు, ఒకవైపు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే తప్ప మేము కళాశాలను నడపలేని స్థితిలో ఉన్నామని ప్రైవేట్ యజమాన్యాలు మొరపెట్టుకుంటున్నాయి. రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి. మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుంది ఇటు యజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులే. డిగ్రీ,ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టివేయబడుతున్నాయి. ప్రభుత్వాలు మారుతున్న విద్యావ్యవస్థ తీరు మారడం లేదు విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదు, ఉన్న విద్యాలయాలను విద్యా వ్యవస్థను ప్రతిష్ట పర్చల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టు వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుంది తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదు. ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్య రంగానికి కేటాయించిన బడ్జెట్లోనే అవగతం అవుతుంది సంవత్సరాల తరబడి అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు ప్రభుత్వం ఇచ్చేటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విద్యార్థుల యొక్క హక్కు అని జ్ఞప్తికి తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న ఫీజు రియాంబర్స్ మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యార్థులని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చెపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# క్రికెట్ , వాలీబాల్ క్రీడా సామాగ్రి అందజేత

**క్రీడలు ఐక్యతను చాటుతాయి**

**క్రీడలు యువతకు విద్యార్థులకు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి**

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్**



**మర్రిగూడ, అక్టోబర్ 14,( జనం సాక్షి)**
క్రికెట్ మరియు వాలీబాల్ క్రీడా సామాగ్రి అందజేత, మర్రిగూడ మండలంలోని ఇందుర్తి మేటి చంద్రపురం గ్రామంలోని యువత మరి విద్యార్థులకు క్రికెట్ మరియువాలీబాల్ కిట్ మొదలగు క్రీడా వస్తువులను బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ క్రీడలు గ్రామాల మధ్య యువకుల మధ్య ఐక్యతను చాటుతాయని క్రీడలు యూతుకు విద్యార్థులకు ఎంతో మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్ అన్నారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అశోక్ గౌడ్, గణేష్, రఘు, హుస్సేన్, యాసిన్, శివ యువత పాల్గొన్నారు.

# మాదాపురంలో వరి పంటలను సందర్శించిన శాస్త్రవేత్తలు,వ్యవసాయశాఖ అధికారులు



**ముదిగొండ, అక్టోబర్ 14, (జనం సాక్షి):**
కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. కే.రవికుమార్,శాస్త్రవేత్త పి ఎస్ ఎమ్ ఫనీశ్రీ మరియు ముదిగొండ మండల వ్యవసాయ అధికారి సరిత ముదిగొండ మండలంలోని మాదాపురం గ్రామంలో వరి పంటను సందర్శించి రైతులకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు.వరి చాలా పొలాల్లో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది. ఈ తెగులు లక్షణాలు గమనించిన వెంటనే పైపాటుగా నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా నిలిపివేయాలి. ఈ తెగులు పూర్తిగా నివారించడానికి ఎలాంటి మందులు లేవు అని రైతులు గమనించాలి. ఈ తెగులు లక్షణాలు తొలిదశలో గమనించినట్లైతే కొంతవరకు వ్యాప్తిని నివారించడానికి ప్లాంటమైసిన్ లేదా పోషమైసిన్ 0.2 గ్రా లేదా అగ్రిమైసిన్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అలాగే వరి పంట పూతదశలో ఉన్నప్పుడు కాపర్ శిలీంధ్రనాశినులను పిచికారి చేయరాదు. ముఖ్యంగా ఈ తెగులు సమగ్ర యాజమాన్య చర్యలలో భాగంగా ఆఖరి దఫాగా పొటాష్ ఎరువును (15-20 కిలోలు/ ఎకరానికి) వర్షాలు తగ్గిన తర్వాత వేయాలి.తాత్కాలికంగా నత్రజని సంబంధిత ఏరువులను వేయడం ఆపాలి. పొలంలో పాత నీరు తీసి కొత్తనీరు పెట్టడం చేపట్టాలి. అలాగే వరిలో సుడిదోమ ఆశిస్తున్నట్లు గమనించడం జరిగింది.విస్తారంగా వర్షాలు కురిసి మరియు గాలిలో అధిక తేమ శాతం, ఉక్కపోత వాతావరణం ఉండటం లాంటి పరిస్థితులలో సుడిదోమ ఉదృతిని గమనించడం జరిగింది. చివరి దఫా నత్రజని ఎరువులు వేసే రైతులు సుడిదోమ ఉధృతిని బట్టి నత్రజనిని 20-25 కిలోలు మించి వేయరాదు. దోమ ఉధృతిని బట్టి పొలాన్ని అడపా దడపా అరగట్టాలి. ఈ పురుగు పిల్ల దశలో (తెల్లని దోమలు మొక్కల మొదళ్ళ వద్ద) గమనిస్తే బ్యుప్రోఫెజిన్ 1.6 మి.లీ. లేదా ఎసిఫేట్ ం ఇమిడాక్లోప్రిడ్ మిశ్రమ మందు 1.5గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పిల్ల మరియు పెద్ద పురుగులు కలిపి దుబ్బుకి 20-25 దోమలు ఉన్న దశలో డైనోటెఫ్యూరాన్ 0.4గ్రా లేదా పైమెట్రోజైన్ 0.6గ్రా. లేదా ట్రైఫ్లూమెజోఫైరిమ్ 0.485 మి.లీ. లేదా ఎథిప్రోల్ ం ఇమిడాక్లోప్రిడ్ 0.25 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పొలంలో నీటిని తగ్గించి పాయలు తీసి మొక్కల మొదళ్ళు తడిచేలా పిచికారి చేస్తే దోమ ఉధృతి బాగా తగ్గుతుందని వివరించారు.



# పెద్దవురా మండల పార్టీ అధ్యక్షుడు జాటావత్ రవి నాయక్ ను పరామర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

**నాగార్జునసాగర్,అక్టోబర్14(జనంసాక్షి):**
పెద్దవురా మండల పార్టీ అధ్యక్షులు జాటావత్ రవి నాయక్ మాతృమూర్తి జామ్కా ఇటీవల మరణించిన విషయం తెలుసుకుని పెద్దవూర మండలం చింతపల్లి తండా లోని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పరామర్శించారు వారితో పాటు పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్,ఎమ్మెల్సీ కోటి రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, కంచర్ల భూపాల్ రెడ్డి , పైళ్ల శేఖర్ రెడ్డి ,కార్పొరేషన్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ , రెగట్టే మల్లికార్జున్ రెడ్డి, నాయకులు కంచర్ల కృష్ణా రెడ్డి,ఒంటెద్దు నర్సింహా రెడ్డి ,గోనె వివేక్ రావు, కేవీ రామారావు, సుందర్ రెడ్డి, నడ్డి లింగయ్య, రావుల శ్రీను, లక్ష్మణ్ నాయక్, శ్రీకర్, సురభి రాంబాబు, కిషన్, గోపి,రామావత్ రవి, విష్ణు నాయక్ (లక్ష్మి తాండా )పాణింద్ర నాయక్,రమేష్ జీ, మల్లికార్జున్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



**చిట్యాల అక్టోబర్14 (జనంసాక్షి):**
చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఇంద్రానగర్ చెందిన ప్రభాకర్ సోమవారం నాడు గుండెపోటుతో మరణించగా విషయం తెలుసుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలియజేయడంతో లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ద్వారా ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది.రాబోయే రోజుల్లో వారి కుటుంబాన్ని అన్ని విధాలు ఆదుకుంటామని తెలిపారు.

# పాము కాటు తో వ్యక్తి మృతి

**మాడ్గులపల్లి అక్టోబర్ 14 (జనంసాక్షి):**
పాముకాటు తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మాడ్గులపల్లి మండలం ఇందుగుల గ్రామ శివారులో చోటు చేసుకుంది. తిప్పర్తిమండలం సిలార్మియాగూడెం గ్రామానికి చెందిన గుడిపల్లి లింగారెడ్డి (56) ఆదివారం సాయంత్రం మాడ్గుల పల్లి మండలం ఇందుగుల గ్రామ శివారులో ఉన్నటు వంటి వ్యవసాయ భూమిలో వరి పొలం పనులకు వెళ్లగా పాము కాటికి గురై మృతి చెందారు. మృతుని భార్య గుడిపల్లి సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు మాడ్గులపల్లి ఎస్ఐ ఎస్ కృష్ణయ్య తెలిపారు. మృత దేహనికి పంచనామా చేసి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించి నట్లు ఎస్ఐ తెలిపారు.

# తాళ్లగొమ్ము్మారులో నూతన భవనాలు ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి



**బూర్గంపహాడ్ అక్టోబర్ 14 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం పరిధిలోని తాళ్లగొమ్ము్మారులో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మధ్యాహ్నం 2.45 గంటలకు పర్యటించనున్నట్లు ఎంపీడీవో జమలారెడ్డి సోమవారం తెలిపారు. గ్రామంలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని, ఐటీసీ, పంచాయతీ నిధులు రూ.10లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాలను ఆయన ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం మణుగూరు పర్యటనకు వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొనాలని ఎంపీడీవో కోరారు.

## సన్న రకం వరి ధాన్యానికి రూ:500 బోనస్, మద్దతు ధర కొనుగోలు కేంద్రాల్లోనే లభ్యం..

రైతులసమక్షంలోసోమవారం ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని .రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర , సన్న రకం వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ కల్పించి రైతులను ఆదుకోవాలని లక్ష్యంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ సన్న రకం ధాన్యం మద్దతు ధర క్వింటాలుకు 2320రూపాయలు, కామన్ గ్రేడ్ రకానికి క్వింటాలకు రూ 2300 చొప్పున చెల్లిస్తున్నట్లు తెలిపారు. మండలంలో వరి కోతలు ప్రారంభం మరో 20 రోజులు పడుతుందని, కోతలు ప్రారంభం కాకపోయినా ముందస్తుగా ప్రభుత్వం అమలు చేయనున్న బోనస్ పథకం, మద్దతు ధర, నాణ్యత ప్రమాణాలు, దళారుల ప్రమేయం నియంత్రణ, తదితర అంశాలపై రైతులకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లాలోనే కల్లూరు మండలంలో అత్యధికంగా 33, 400వేల ఎకరాల్లో రైతులువరి పంట సాగు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఐకెపి సివిల్ సప్లై సొసైటీల ఆధ్వర్యంలో సన్న రకం వడ్ల కొనుగోలుకు 25 కేంద్రాలు, దొడ్డు రకం వడ్లు కొనుగోలుకి నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి మద్దతు ధర , అదనంగా 500 రూపాయల బోనస్ పొందాలని కోరారు. ,ఈ కార్యక్రమం లో స్వర్ణ భారతి గ్రామ సమైక్య కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఎం కోటేశ్వరి, రమాదేవి, కృష్ణకుమారి,ఐకెపి ఎపిఎం మాదాసు వెంకట రామారావు, సి సి ఎస్కే ఫాతిమా, కొర్లగూడెం క్లస్టర్ వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి అనూష , పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్, పలువురురైతులు, కాంగ్రెస్ నాయకులు భాగం ప్రభాకర్, మట్టా రామకృష్ణ, పెద్ద బోయిన శ్రీనివాసరావు,బి లక్ష్మారెడ్డి, కీ సర నరేందర్ రెడ్డి ,సూరపరెడ్డి పిచ్చిరెడ్డి, యలమ రెడ్డి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాంరెడ్డి గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాప్ లో మద్యం అమ్మకాలు

### గ్రామానికి చెందిన వాట్సప్ గ్రూపులో బెల్ట్ షాప్ యజమానుల పేర్లతో సహా ప్రకటనలు

### కాంగ్రెస్ పార్టీ అండదండలతోనే అమ్ముతున్నారని ప్రతిపక్షాల ఆరోపణ



**మర్రిగూడ, అక్టోబర్ 14, ( జనంసాక్షి)** రాంరెడ్డి గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాప్ లో మద్యం అమ్మకాలు, గ్రామానికి చెందిన మన ఊరు మన సమస్య వాట్సాప్ గ్రూపులో జోరుగా చర్చ నడుస్తుంది, మండలంలో కొన్ని గ్రామాలలో షాపులు బంద్ అయిన రాంరెడ్డి గ్రామంలో మాత్రం విచ్చలవిడిగా అర్ధరాత్రి దాటాక కూడా అమ్మకాలను సాగిస్తున్నారని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు, అధిక ధరకు మద్యం విక్రయిస్తూ కాంగ్రెస్ పార్టీ అండదండల తోనే బెల్ట్ షాపులు నడుస్తున్నాయని జాడా లేని బెల్టు షాపు నిర్మూలన కమిటీలు ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశయానికి సొంత పార్టీ వాళ్లు తూట్లు పొడుస్తున్నారని ఆరోపిస్తున్నారు, మునుగోడు ఎమ్మెల్యే గ్రామాలలో సంపూర్ణంగా బెల్ట్ షాపులను నిర్మూలిస్తానన్న హామీ సొంత పార్టీ నాయకుల వల్ల కలగానే మిగులుతున్నట్లు వారు ఆరోపిస్తున్నారు, లైట్ బీర్ వైన్ షాపులో 150 రూపాయల ఉండగా గ్రామంలో షాపు లలో 220 అమ్ముతున్నారని ఆరోపిస్తున్నారు, మర్రిగూడ మండలంలోని శ్రీ సాయి వైన్స్ బెల్ట్ షాపులకు మాత్రమే అధిక ధరకు మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు మండల వాసులు ఆరోపిస్తున్నారు.

# రైతు పండించిన పంటను దళారుచేతుల్లో పెట్టొద్దు..

### ●వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన తాసిల్దార్ కూరపాటి అనంతరాజు



**చింతకాని , అక్టోబర్14 (జనం సాక్షి)** చింతకాని మండల పరిధిలో మండల సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం పండించి పంట చేతికి రాబోయే సరికి దళారుల నమ్మి మోసపోతా ఉంటాం వాడు నిర్ణయించిన ధరకే అమ్ముకొని నష్టపోతుంటాం కాబట్టి అలాంటి దళారులను నమ్మి మోసపోకూడదని తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం 2024 25 ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు రైతుల పండించిన పంటల్లో కామన్ గ్రేడ్ దొడ్డు రకం వరి ధాన్యాన్ని 2300 సన్న రకం వరి ధాన్యం 2320 రూపాయలు మద్దతు ధర కల్పించి రైతులకు కింటాకి 500 రూపాయలు లాభం పొందే విధంగా ఈ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మంచి చేసిందన్నారు రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చేటప్పుడు తాలు మట్టి రాళ్లు ముఖ్య పోయిన వడ్లను కేంద్రాల వద్దకు తీసుకురావద్దని మేలు రకమైన వరి ధాన్యాన్ని మాత్రమే తీసుకొచ్చి తమ పంటలకు గిట్టుబాటు ధరలు పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారి పల్లెల నాగయ్య సొసైటీ సీఈఓ శ్రీనివాసరావు కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కొప్పుల గోవింద రావు ఐకెపి ఎపిఎం తిరుమలరావు సీసీలు నరేం దర్ రెడ్డి గుండెపోగు భాస్కర్ అనురాధ వివోఏలు పుష్ప ఎస్.కె రెజోనా ఎస్ కే జరీనా ముత్త మాల రాజు రైతులు మల్లె వెంకటేశ్వర్లు ఎండపల్లి శ్రీనివాసరావుమజీద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## దళారులను నమ్మి మోసపోకండి..

### ధాన్యం కొనుగోలు ప్రత్యేక అధికారి సుమన్ చక్రవర్తి వారి రైతులకు విజ్ఞప్తి..

**తిరుమలయపాలెం ( అక్టోబర్ 14) జనంసాక్షి**
వరి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం నిర్దేశించిన వరి కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్ముకొని లాభపడాలని దాన్యం కొనుగోలు కేంద్ర ప్రత్యేక అధికారి సుమన్ చక్రవర్తి అన్నారు. మండల పరిధిలోని జల్లేపల్లి, జూపెడ గ్రామాల్లోవరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్లేపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు చేస్తామని జూపెడ గ్రామంలో ఐకెపి కేంద్రం ద్వారా వడ్లు కొనుగోలు చేయబడతాయని వివరించారు. ఈ కేంద్రాలకు వడ్లు అమ్మడం ద్వారా ఒక క్వింటాకు గాను సన్న రకానికి 2.320 రూపాయలు చెల్లిస్తామని, లావు రకానికి 2.300 చెల్లించబడతాయని సన్న రకానికి మరో 500 రూపాయలు బోనస్ చెల్లించబడుతుందని తెలిపారు. ప్రతి వరి రైతు ప్రభుత్వం నిర్దేశించిన కేంద్రాల్లో వడ్లు విక్రయించాలని, దళారుల నమ్మి మోసపోవద్దని సూచించారు. వడ్లు కొనుగోలు చేసిన వారంలోపు రైతుల ఖాతాలో వారు సూచించిన బ్యాంకు ఖాతాలో నగదు జమవుతాయని ఈ కేంద్రాల ద్వారా ఎలాంటి దళారులకు తావు లేదని వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం సొసైటీ చైర్మన్ చావా వేణుగోపాల కృష్ణ,తహసిల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో ఎస్ కే సిలార్ సాహెబ్, మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి, ఏ పి ఎం అలివేలు మంగా, తిరుమలాయపాలెం సీఈవో శ్రీనివాసరెడ్డి, ఎం పీ ఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు రమేష్, శ్రీకాంత్, వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ లు, గ్రామ పెద్దలు ఉన్నం వెంకయ్య, పోట్ల జగదీష్, దివ్యల శ్రీనివాస్, పోట్ల కిరణ్, సీసీలు, వివోఏ లో తదితరులు పాల్గొన్నారు..

## బీవీహెచ్‌పీఎస్ ఉద్యోగ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు



**కారేపల్లి, అక్టోబర్14(జనంసాక్షి) :**
భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ప్రభుత్వ ఉద్యోగుల విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా రెడ్డేబోయిన వెంకటేశ్వర్లు నియమితులైనారు. కారేపల్లి మండల ఉసిరికాయలపల్లికి చెందిన రెడ్డిబోయిన వెంకటేశ్వర్లును ఉద్యోగ విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రం ను బీవీహెచ్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అందజేశారు. ఈసందర్భంగా రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వికలాంగ ఉద్యోగల రక్షణ, హక్కుల కోసం పోరాడుతానన్నారు. తనపై నమ్మకంతో ఉద్యోగ విభాగానికి రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిన గిద్దె రాజేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీవీహెచ్‌పీఎస్ బలోపేతానికి నిరంతం కృషి చేస్తానన్నారు.

## రాగల ఐదురోజులు వర్షాలు

### వాతావరణకేంద్రం హెచ్చరిక

**హైదరాబాద్,అక్టోబర్14 (జనంసాక్షి) :**తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిం చింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అవకాశం ఉందని పేర్కొంది. మంగళవారం ఉదయం వరకు మధ్యబంగాళాఖాతం వరకు చేరుతుందని చెప్పింది. ఆ తర్వాత రెండురోజుల్లో మరింత ముందుకు కదులుతూ పశ్చిమ వాయువ దశగా కదులుతూ తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఏపీ తీరాలకు చేరే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలుపడుతాయని చెప్పింది.

## ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### మండల పశువైద్యాధికారి డా.రుద్రాక్షి వినయ్ కుమార్



**మాడ్గులపల్లి అక్టోబర్ 14(జనంసాక్షి):**
తెలంగాణ ప్రభుత్వం,పశు సంవర్ధక శాఖ, మాడ్గులపల్లి పశు వైద్యశాల ఆధ్వర్యంలో ఈనెల 15 నుండి నవంబర్ 15 వరకు నెల రోజుల పాటు మండలంలోనిఅన్నిగ్రామాలలో ఉచిత పశు వైద్య శిబిరాలను నిర్వహించ నున్నట్లు మండల పశు వైద్యాధికారి డా. రుద్రాక్షి నవీన్ కుమార్ తెలిపారు . సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడు తూగేదెలు ,తెల్లపశువులు (ఆవులకు, యెద్లతో పాటు వాటి దూడలు (నాలుగునేలలవయస్సునుండి) పశువులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు అయన తెలిపారు. మాడ్గులపల్లి మండలంలోని రైతులు పశుపోషకులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోని మాపశు వులను ఆరోగ్యంగా ఉంచుకోవాలని కోరారు.

# సమాజ రుగ్మతలకు బుద్ధుని బోధనలే శరణ్యం..

## ◆బుధవనంలో ధమ్మ విజయం వేడుకలలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి





**నాగార్జునసాగర్, నల్గొండటౌన్ అక్టోబర్ 14 (జనంసాక్షి) :** సమాజం రుగ్మతలకు బుద్ధుని బోధనలు ఒకటే శరణ్యమని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుద్ధ వనంలో ధమ్మ విజయం వేడుకలలో భాగంగా ముందుగా బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం నాగార్జునసాగర్ లో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్మించిన బుద్ధవనం లో సామ్రాట్ అశోక చక్రవర్తి బౌద్ధ ధమ్మాని స్వీకరించిన రోజు, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ బౌద్ధ ధమ్మ దీక్ష తీసుకున్న రోజు అయిన అక్టోబర్ 14 సోమవారం నాడు నిర్వహించిన ధమ్మ విజయం వేడుకలలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ స్వార్థం మితిమీరి అత్యాశ తారా స్థాయికి చేరి అతలాకుతులమైన ప్రస్తుత సమాజంలో బుద్ధుని పంచశీల పాటిస్తే యుద్ధాలకు తావే లేదన్నారు. అనంతరం శాసనమండలి సభ్యులు మంకెన కోటిరెడ్డి మాట్లాడుతూ ఇక్ష్వాకుల కాలంలో నాగార్జున కొండలో విలసిల్లిన బౌద్ధాన్ని ప్రస్తావిస్తూ బుద్ధ వనం రాబోయే రోజులలో అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక కేంద్రంగా మారనుందన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ అన్ని హంగులతో సిద్ధమైన బుద్ధవనం రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో ఆసియాలోనే అరుదైన బౌద్ధ వారసత్వ థీమ్ పార్కుగా గుర్తింపు పొందనున్నట్లుగా తెలిపారు. మోక్షానందా బుద్ధ విహార అధ్యక్షులు ధర్మ రక్షిత బౌద్ధ దమ్మ విజయాల గురించి వివరించగా, లతా రాజా ఫౌండేషన్ సలహాదారులు పిఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ దమ్మ దీక్ష తీసుకున్న నేపథ్యం గురించి వివరించారు. అటుపిమ్మట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ రాబోయే రోజులలో బుద్ధ వనం ప్రత్యేక పర్యాటక స్థావరం అవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మరియు బుద్ధ వనం ప్రత్యేక అధికారి ఎన్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ధమ్మ విజయం, ధమ్మ దీక్షోత్సవాలు పర్యాటక ప్రాధాన్యత కలిగి ఈ తరానికి బౌద్ధం పట్ల అవగాహన కల్పించడానికి తోడ్పడతాయన్నారు. బుద్ధ వనం లోని ధమ్మ విజయం వేడుకలలో ఒగ్గు నృత్య కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి .ఈ కార్యక్రమంలో బుద్ధవనం అధికారులు సుధన్ రెడ్డి, ఈమని శివనాగిరెడ్డి, సూర్య ప్రకాష్ రావు, శ్యామ్ సుందర్ రావు ,మహేంద్ర హిల్స్ లోని మహాబోధి బుద్ధ విహార, మైసూర్ బైలా కుప్పే లోని మహా బోధి విహార నుండి బద్ధ భిక్షువులు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఇంగ్లీష్ మరియు ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (కంది) 60 మంది దక్షిణ దేశాల విద్యార్థులు, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రభుత్వ మిగులు భూములను భూమిలేని పేదలకు పంపిణీ చేయాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబర్ 14 (జనం సాక్షి) :
భువనగిరి మండలంలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సర్వే నెంబర్ 259 లోని 700 ఎకరాల పైగా ఉన్న ప్రభుత్వ భూమిని గ్రామంలో భూమి లేని ప్రతి నిరుపేద కుటుంబానికి 3 ఎకరాల భూమిని పంపిణీ చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ 10వ మహాసభ సీనియర్ నాయకులు కొండ అశోక్ అధ్యక్షతన జరగగా ఈ మహాసభకు ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వేంటనే అమలు చేయాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ఇండ్లు , రేషన్ కార్డులు, అర్హత కలిగిన వారికి పెన్షన్లు ఇవ్వలే దన్నారు. ఈ ప్రభుత్వమన్న ఇచ్చి వాగ్దానాల ప్రకారం ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్, అందరికీ రుణమాఫీ వెంటనే ఇవ్వాలని, గ్రామంలో ఇండ్లు ఇండ్ల స్థలాలు లేని ప్రతి కుటుంబానికి 259 సర్వే నెంబర్ లోని ప్రభుత్వ భూములలో 200 గజాల ఇంటి స్థలం ఇచ్చి , ఇంటి నిర్మాణానికి రూ.10 లక్ష రూపాయలు ఇవ్వాలని సూచించారు. గ్రామాలలో సర్పంచులు లేకపోవడంతో గ్రామంలో అభివృద్ధి కుంటుపడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మంచినీళ్లు , డ్రైనేజీ , విద్యుత్ దీపాలు సరిగా లేకున్నా రాకున్నా ప్రజలు ఎవరికి చెప్పాలో అర్థం కావడం లేదని పంచాయతీ కార్యదర్శులను అడిగితే నిధులు లేవని సమాధానం తప్ప పరిష్కారం చేసే పరిస్థితులు లేరని ఆవేదన వెలుబుచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే సర్పంచుల, ఎంపిటిసీల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో ప్రభుత్వ హామీల అమలుకై సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను కొనసాగిస్తామని నర్సింహ తెలియజేశారు . ఇంకా ఈ మహాసభలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ , మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండమడుగు నాగమణి, శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ , కొండ లక్ష్మయ్య , కాసారం మల్లయ్య , కొండ హైమావతి, కూకుట్ల చొక్కాకుమారి పాల్గొన్నారు.

## గుండ గాని బ్రదర్స్ అసోసియేషన్ గ్రామం కమిటీ ఎన్నిక..



తుంగతుర్తి అక్టోబర్ 14 (జనం సాక్షి)
మండల పరిధిలోని గానుబండ గ్రామంలో సోమవారం గుండ గాని బ్రదర్స్ అసోసియేషన్ కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా :గుండగాని దుర్గయ్య. గుండగాని రాములు గౌడ్ అధ్యక్షులుగా గుండగాని శ్రీహరి ఉపాధ్యక్షులు :గుండగాని యాదయ్య. గుండ గాని వెంకన్న. గుండ గాని వెంకటయ్య. కోశాధికారిగా గుండగాని వెంకన్న (పోలీస్ )ప్రధాన కార్యదర్శిగా :గుండగాని శ్రీనివాస్ ముఖ్య సభ్యులుగాగుండె గాని. మధు గుండగాని సూర్యప్రకాష్.గుండగాని పరమేష్. మంగమ్మ సోమయ్య.గుండగాని మల్లేష్.వెలిశాల వెంకన్న. జలగం సోమయ్య. గుండగాని సురేష్. రెడ్డిమల్ల అంజయ్య.మామూనూరి ఉప్పలయ్య. గుండగాని సోమయ్య (కట్టకింది).గుండగాని మురళి.గుండగాని వెంకన్న తదితరులు ఎన్నికయ్యారు.



## పోలీస్ గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్గొండటౌన్, అక్టోబర్ 14(జనంసాక్షి)**
ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 25 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు, వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## 36వ అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో అంబోజు కు సిల్వర్ మెడల్..



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబర్ 14 (జనంసాక్షి) :**
మలేషియా లోని కౌలానాపూర్ ఎం ఎస్ ఎన్ స్టేడియంలో జరిగిన 36 వ అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో ఇండియా టీం తరపున పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ ఆంబోజు అనిల్ కుమార్ 4ఐ 400 మీటర్ల రిలే పరుగులులో వెండి పతకం సాధించారు . ఈ సందర్భంగా నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్ కుమార్ శర్మ సెక్రెటరీ రాంగోపాల్ శర్మ లు ఆంబోజు అనిల్ కుమార్ ను అభినందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖలో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఆంబోజును పలువురు క్రీడాకారులు క్రీడాభిమానులు అభినందించారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

చిట్యాల అక్టోబర్ 14(జనం సాక్షి)
చిట్యాల పట్టణ కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తూడి వీరేందర్ గౌడ్ పాల్గొని ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో అత్యధిక సంఖ్యలో బిజెపి సభ్యత్వం నమోదు చేయాలని కోరారు అదే విధంగా మోడీ 3.0 ప్రభుత్వ పాలనను ప్రజలలో వివరించాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొదలయ్య,పట్టణ అధ్యక్షుడు కూరెళ్ళ శ్రీను,ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్,పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, బూతు అధ్యక్షులు నూకేష్,ఉదయ్, సీనియర్ నాయకుడు రామకృష్ణ కందటి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# హన్మాపూర్ గ్రామంలో కుక్కల హాస్పిటల్ ని రద్దు చేయాలని

## కుక్కల హాస్పిటల్ ముందు ధర్నా



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబర్ 14(జనంసాక్షి ):** మండలంలోని హన్మాపూర్ గ్రామంలో కుక్కల హాస్పిటల్ ని రద్దు చేయాలని గ్రామస్తులు సోమవారం కుక్కల హాస్పిటల్ ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సర్వేనెంబర్ 28 లోకుక్కలకు సంబంధించిన ఆసుపత్రిని ఎలాంటి సమాచారంలేకుండా, గ్రామసభ తీర్మానం లేకుండా పాలకుల ఇష్టానుసారంగా మున్సిపల్ అధికారులకు భూములు ఇవ్వడం జరిగిందని ఆరోపించారు. అధికారులు కుక్కల ఆపరేషన్ పేరుతో గ్రామాల్లో, పట్టణాల్లోకుక్కలను పట్టుకొచ్చి గ్రామంలో విడిచి పెట్టడం వల్ల గ్రామ ప్రజలపైగొర్రెలపై దాడులు చేస్తున్నాయన్నారు. కొన్ని కుక్కలుప్రాంతంలో చనిపోవడం వల్ల ఆ ప్రాంతం అంతా దుర్వాసనవెదజల్లడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆస్పత్రిలో పనిచేసే సిబ్బందిదొంగతనాలకు అలవాటు పడ్డారని ఆస్పత్రి నిర్మాణం ప్రమాదకంగా ఉన్నందునవెంటనే ఆసుపత్రి నిర్మాణాన్ని రద్దుచేసి గ్రామ ప్రజలనుకాపాడాలన్నారు. గొర్రెల దొంగతనాలను నివారించి, గోర్లకాపరులకు న్యాయం చేయాలని, కుక్కల ఆస్పత్రికి హన్మాపురం గ్రామం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దెయ్యాల నరసింహ,నాగపురి దేవేందర్,గోమరి ఎల్లారెడ్డి, బూరుగు మణికంఠ, రాపాక కృష్ణ, బండి శ్రీనివాస్, రంగ నారాయణ, తునికి శంకర్ చారి, నాగపూరి కొండల్, దుర్గం నర్సింహా, ఉడుత శ్రీను నాగపూరి సత్యనారాయణ, రంగ స్వామిపాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**నాంపల్లి, అక్టోబర్ 14 (జనంసాక్షి)**

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఈరోజు నాంపల్లి సింగిల్విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో సోమవారం వరి కొనుగోలు కేంద్రాన్ని సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా ప్రభుత్వం రైతుల ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో సన్న వరి ధాన్యం 500 రూపాయలు బోనస్గా ఇవ్వడం జరిగింది కావున రైతులు దాన్యం తెచ్చేటప్పుడు తేమశాతం 17% ఉండేటట్టు మరియు తాలు లేకుండా పొలాల వద్దనే వరి ధాన్యాన్ని ఆరబెట్టాలని అదేవిధంగా ఎలాంటి ప్రభుత్వం ఇచ్చినటువంటి గిట్టుబాటు ధరను అమ్ముకోవాల్సిందిగా దళారులకు అమ్మి మోసపోవద్దని కోరినారు కార్యక్రమంలో ఎమ్మార్వో గారు అగ్రికల్చర్ ఏవో గారు మానేటింగ్ ఆఫీసర్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి గారు ఎక్స్ ఎంపీపీ పూల వెంకటయ్య గారు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి గారు పానుగంటి వెంకటయ్య గారు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ మరియు పిఏసిఎస్ సిబ్బంది మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎంజాయ్ చారి పూలగిరి రైతులు శేఖర్ నరసింహ కిషన్ రాములు శ్రీను యాదమ్మ రాజు శివ తదితరులు పాల్గొన్నారు.



# జడ నాగయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**వేములపల్లి,అక్టోబర్ 14 (జనంసాక్షి):**

వేములపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జడ నాగయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందినజడనాగయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వేములపల్లి ని సందర్శించి నాగయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరంమృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో వేములపల్లి నాయకులు కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘానికి వంటపాత్రలు వితరణ



కారేపల్లి, అక్టోబర్14(జనంసాక్షి) : కారేపల్లి కి చెందిన కసగాని శ్రీనివాస్ సోమవారం గౌడ సంఘానికి వంట పాత్రలు వితరణ చేశారు. శ్రీనివాస్ తన తల్లిదండ్రులు కసగాని నవాబు-లక్ష్మి దంపతులు జ్ఞాపకార్థం రూ.20 వేల విలువైన గిన్నెలను అందజేసారు. సంఘం తరుపున నిర్వహించే కార్యక్రమాల అవసరాలకు వంట పాత్రలను అందిస్తున్నట్లు దాత కసగాని శ్రీనివాస్ తెలిపారు. ఈకార్యక్రమంలో పాసిన్ని నాగేశ్వరరావు, తాళ్లూరి చంద్రయ్య, గడ్డమీది రామారావు, మామిండ్ల శ్రీను, గాదె ప్రమిళ, తాళ్లూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ కాంగ్రెస్ పాలసీనా.. ముఖ్యమంత్రి సొంత ఎజెండానా..?

- ◆ సీఎంకు దళితులపై ప్రేమ ఉంటే రిజర్వేషన్లను పెంచాలి
- ◆ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి. చెన్నయ్య
- ◆ ఎస్సీ వివిపిఎస్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో భారీ ర్యాలీ



**నల్లగొండ రూరల్, అక్టోబర్ 13,(జనంసాక్షి):** ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ జోలికి వచ్చి ఎస్సీలను వర్గీకరించాలని చూస్తే రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు ఖాయమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి.చెన్నయ్య,కో చైర్మన్ బాలకిషన్ హెచ్చరించారు.ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ పాలసీనా..లేక రేవంత్ రెడ్డి ఎజెండానా చెప్పాలని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బస్సు యాత్ర సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుతుంది.ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా జిల్లా కేంద్రంలోని భాస్కర్ టాకీస్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నల్లగొండ పట్టణంలో కళాకారులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం టీఎన్జీవోఎస్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చెన్నయ్య మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దళితులపై ప్రేమ ఉంటే 15 శాతం ఉన్న రిజర్వేషన్లను 30 శాతానికి పెంచాలని,2014 నుండి ఎస్సీ కులగల చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో దేశంలో ఏరాష్ట్రం లో లేనివిదంగా అత్యుత్సాహం చూపిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అంశాలను,2011జనాభ లెక్కల ఆదారంగా పరిగనిస్థామనటం సరికాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి10 సంవత్సరాలు అయినప్పటికి దళితుల స్థితిగతుల అద్యాయనానికి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ జనాబా లెక్కలు తీసుకుంటా మని ముఖ్యమంత్రి చెప్పడాన్ని ఎస్సీ వరీకరణ వ్యతిరేక పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2014 తరువాత ఉన్న అధికారిక జనాబా లెక్కల ఆదారంగా దళితుల స్థితిగతులపై అధ్యయనం చేసి వెనుకబడ్డ కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్య,ఉద్యోగ,సంక్షేమ పదకాలైన మూడెకరాల భూమి,దళిత బందు,ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మొదలైన వాటిలో ఎవరు ఎక్కువ లబ్ధి పొందారో లెక్కలు తీసి ఇప్పటి వరకు ఎలాంటి లబ్ధి పొందని వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ద్వారా అభివృద్ధి పదం లోకి తీసుకు రావాలని,వర్గీకరణ సాకు తో దళితులను చీల్చిరిజర్వేషన్లను విచ్చినం చేసే కుట్రలను చేయవద్దని చెన్నయ్య సూచించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా ఎస్సి డిక్లరేషన్ ఎందుకు అమలు చేయలేకపోయారు..? ఎస్సీ బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఎందుకు ఇవ్వలేకపోయారో చెప్పాలని ప్రశ్నించారు.ఎస్సీ వర్గీకరణ అంశాన్ని సాకుగా చూపి మొత్తం ఉద్యోగాల భర్తీనే నిలిపివేసే ఆలోచన తో సీఎం ఉన్నారని ఆరోపించారు.అంటరాని తనం సామాజిక వివక్షత పునాదిగా భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను ఆర్థిక పరమైన తేడాలు చూపుతూ ఎస్సీలను వర్గీకరణ చేస్తామనటం రాజ్యాంగ స్ఫూర్తికి,ఆర్టికల్ 341 విరుద్ధమని పునరుద్ఘాటించారు.ఎస్సీ వర్గీకరణ తెలంగాణలో అవసరమేలేదని, తెలంగాణలో ఎక్కువ లబ్ధి పొందింది మాదిగ లేనని తెలిపారు.మాల మంత్రి లేని ఉత్తం కుమార్ రెడ్డి నేతృత్వంలోని మంత్రుల ఉప సంఘాన్ని వెంటనే రద్దు చేయాలని,కాంగ్రెస్ పార్టీ విధాన మైన కులగణనను వెంటనే జరిపించి 22 శాతంగా ఉన్న ఎస్సీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్లను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు.గత 30 ఏళ్లుగా మాలలు పూర్తిగా అన్యాయానికి గురయ్యారని ఆవేదన చెందారు.గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డిని సీఎం చేయాలని మాలలు అహర్నిశలు పనిచేశారని గుర్తు చేశారు.ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం పనిచేసిన మందకృష్ణ మాటలు విని మాలలకు అన్యాయం చేయాలని చూస్తే సీఎం పై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు.వర్గీకరణ పై ముఖ్యమంత్రి తీసుకుంటున్న చర్యలను బేషరతుగా వెనకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి రవి,చెరుకు రాంచందర్, మేక వెంకన్న, బూర్గుల వెంకటేశ్వర్లు,గోపాజు రమేష్,మంచాల లి%శీ%గా స్వామి,జి.శీను,నల్లాల కనకరాజు,కరణం కిషన్, తల్లమాల హస్సేన్,జిల్ల కో కన్వీనర్లు చింతపల్లి బాలకృష్ణ, గోలి సైదులు,అద్దంకి రవి, ఉద్యోగ,మహిళా నాయకులు పాల్గొన్నారు.

# సీరతున్ నబి జల్సా.. భారీ ర్యాలీ

**అతిథులకు స్వాగతం పలికిన ముస్లిం యువకులు..**

**కట్టుదిట్టమైన పోలీసు భద్రత**



**దేవరకొండ, అక్టోబర్ 14(జనంసాక్షి)**

మహమ్మద్ ప్రవక్త (మహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ) కేవలం ముస్లింల కొరకు మాత్రమే కాకుండా సర్వ మానవాళికి రుజుమార్గం చూపేందుకు పుట్టారని దేవరకొండ ముస్లిం మత పెద్ద ముఫ్తి జావీద్ హుస్సేన్ ఖాస్మి అన్నారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన 34వ సీరత్ ఉన్ నబి జల్సా అంగరంగ వైభవంగా జరిగింది. ఈ జల్సాలో ప్రవక్త ప్రసంగాన్ని బోధించడానికి వచ్చిన అతిథులకు ఈద్గా కమిటీ జాయింట్ సెక్రటరీ మొహమ్మద్ ఖాజా మోహినొద్దీన్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన యావత్ ముస్లిం యువకులంతా ర్యాలీతో స్వాగతం పలికారు. మక్కా మసీదు నుండి బస్టాండ్ మీదుగా అక్సా మజీద్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఫ్తి జావీద్ హుస్సేన్ ఖాస్మి మాట్లాడుతూ ప్రపంచ మానవుల సంక్షేమం కొరకు పాటుపడిన గొప్ప త్యాగనిరతి మొహమ్మద్ ప్రవక్త అని అన్నారు. మహమ్మద్ ప్రవక్త జీవిత గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యువకులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

పాల్వంచ, అక్టోబర్ 14 (జనంసాక్షి) :

మండల పరిధిలోని యానంబైలు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు వారి ఉపాధ్యాయులతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా జరిగింది. దాదాపు 15 సంవత్సరాల తరువాత సమావేశం ఏర్పాటు చేసుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులకు-ఉపాధ్యాయులకు మధ్య వున్న అనుభావలను, అనుభూతులను గుర్తు చేసుకుంటా గురువులను ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలో ఉదయం నుండి సాయంత్రం వరకూ గత జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రకాష్, విశ్రాంత హెచ్ఎం ప్రాన్సిస్, వీరన్న, రామారావు, భవాని, లక్ష్మి, శారమ్మ, ఉదయశ్రీ మరియు విద్యార్థులు బుడగం రవి, బొప్పిశెట్టి హరీష్, షేక్ అజార్, ఆవుల సాగర్, ఎదునూరి సతీష్, దెశెట్టి వెంకటేష్, జరుపుల జైత్రం, ముగితే భార్గవి, కట్టా కావ్య, వేల్పుల లావణ్య, నూరా రజిత, గుమ్మడి స్వప్న, తాటి కీర్తన, ఉష రాణి మరియు గ్రామస్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# మనిషికి భూలోకం శాశ్వతం కాదు.. పరలోకమే శాశ్వతం

- **భూలోకంలో చేసిన ప్రతి పనికి పరలోకంలో అల్లాకు జవాబు చెప్పాల్సి ఉంటుంది**
- **ఘనంగా సీరతున్ నబి జల్సా**
- **అతిధులకు యువకులు భారీ ర్యాలీతో స్వాగతం**



**దేవరకొండ,అక్టోబర్ 14 జనం సాక్షి:**

ప్రస్తుత తరుణంలో మనిషి స్వార్థ పూరితమైన నా,నేను, నాకు అనేటువంటి జీవితం కొనసాగిస్తున్నాడని, భూలోకం మనిషికి శాశ్వతం కాదని పరలోకం శాశ్వతమని,భూలోకంలో చేసిన ప్రతి పనికి పరలోకంలో అల్లాకు జవాబు చెప్పాల్సి ఉంటుందని హాజ్రాత్ మౌలానా సయ్యద్ ఎహేసానోద్దీన్, హజరత్ మౌలానా అమిరుల్లా ఖాన్ అన్నారు. దేవరకొండ పట్టణంలో నిర్వహించిన 34వ సిరతున్ నబి జల్సా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వీరితో పాటు హాజ్రత్ మౌలానా అతీఖ్ అహ్మద్,హాజ్రత్ మౌలానా అక్బర్,హాజ్రత్ మౌలానా అబ్దుల్ ఖవి,ముఫ్తి మహ్మద్ జావిద్ హుస్సేన్ ఖాస్మి,మౌలానా హఫీజ్ ఎఫ్తేఖార్,జనాబ్ ఆజీజ్ నాతే షరీఫ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వారి అమూల్యమైన ప్రసంగాన్ని వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు సమాజాన్ని అనేక చెడులు రుగ్మతలు పట్టిపీడిస్తున్నాయని, వీటిని నిర్మూలించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా దైవ విశ్వాసులపై ఈ బాధ్యత మరింత ఎక్కువగా ఉందన్నారు. చావు పుట్టుకల మధ్యన ఉన్న జీవితం ఒక పరీక్షలు వంటిదని దీనిపైనే సాఫల్య వైఫల్యాలు ఆధారపడి ఉంటాయని అన్నారు. అనంతరం అతిథులకు శాలువాలతో సత్కరించి వారి దువా ను పొందారు. ఈ జల్సాలో మహిళ లు, యువకులు, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ జల్సా కార్యక్ర మానికి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కమిటీ అధ్యక్షులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ రహత్ అలీ, ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమోద్దీన్, గౌరవ అధ్యక్షులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, ఇలియాస్ పటేల్, ఖాజా మోహినొద్దీన్, ఈద్ కమిటీ సభ్యులు, ముస్లిం యువత,తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాలో 4 నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

- **పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం**
- **జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత**




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, మార్పులు చేర్పులపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరి రివిజన్ 2025లో భాగంగా జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గంలో ఒక పోలింగ్ కేంద్రం, హుజూర్ నగర్ నియోజకవర్గంలో 3 నూతన పోలింగ్ కేంద్రాలు మొత్తం 4 నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనల మేరకు ప్రతిపాదనలు పంపుతున్నామని తెలిపారు. హుజూర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో 308 పోలింగ్ కేంద్రాలు ఉండగా నూతనంగా మేళ్లచెర్వు మండలం దుబ్బాతండాలో ఒక నూతన పోలింగ్ కేంద్రం కొరకు, చింతలపాలెం మండలం వజీనేపల్లిలో ఒక నూతన పోలింగ్ కేంద్రం, గరిడేపల్లి మండలంలో చిన్న గారకుంట తండాలో ఒక నూతన పోలింగ్ కేంద్రం కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, అలాగే రెండు పోలింగ్ కేంద్రాల లొకేషన్స్ మార్పులు చేయటం కొరకు ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని తెలిపారు. కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో ఉన్న 296 పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి నూతన మార్పులు చేర్పులు జరగలేదన్నారు. సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో ఉన్న 271 పోలింగ్ కేంద్రాలలో నాలుగు పోలింగ్ కేంద్రాల లొకేషన్స్ మార్పులు కొరకు, 2 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పులు కొరకు ప్రపోజల్ పంపడం జరిందన్నారు. తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో 326 పోలింగ్ కేంద్రాలు ఉండగా, మద్దిరాల మండలం గుట్టకానితండాలో నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు కొరకు, ఒక పోలింగ్ కేంద్రం లొకేషన్ మార్పు చేయటం కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. 2025 జనవరి 1 నాటికీ 18 ఏండ్లు వయస్సు నిండే వారు నూతన ఓటుకి దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అధికారులకు, రాజకీయ పార్టీ ప్రతినిధులకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓలు శ్రీనివాసులు, వేణు మాధవ్,ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస రాజు, సూర్యాపేట తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి,కోదాడ తహసీల్దార్ వాజీద్, హుజూర్ నగర్ తహసీల్దార్ నాగేందర్ , తుంగతుర్తి తహసీల్దార్ దయానందం,వివిధ పార్టీల ప్రతినిధులు చకిలం రాజేశ్వరరావు, సత్యనారాయణ, అబీద్, స్టాలిన్,రమేష్, ఎలక్షన్ డిటి వేణు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చనుపల్లి గ్రామంలో ప్రభుత్వ కొలువుల సాధించిన వారికి ఘన సన్మానం

- ఓకే వేదికను పంచుకున్న మూడు ప్రధాన పార్టీల అనంతగిరి మండల అధ్యక్షులు
- గ్రామం నుండి ఉపాద్యాయ కొలువులు సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది
- ముస్కు సత్యనారాయణ రెడ్డి,ధర్మపత్ని సరిత

కోదాడ,జనంసాక్షి:



సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధి,చనుపల్లి గ్రామంలోని ప్రాధమిక పాఠశాల ఆవరణంలో ఇటీవల విడుదలయినా డిఎస్సి ఫలితాలలో గ్రామానికి చెందిన తిప్పని సత్యనారాయణ రెడ్డి (సోషల్,2వ ర్యాంకు), యరమాల్ల వీరాస్వామి (బయలాజికల్ సైన్స్,6వ ర్యాంకు)లు ఉత్తమ ర్యాంకు సంపాదించి ఉపాధ్యాయులుగా ఎంపికయిన వారిని ఘనంగా సన్మానించడం జరిగింది.వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించిన ముస్కు సత్యనారాయణ రెడ్డి , ధర్మపత్ని సరిత లు (ఉపాధ్యాయ దంపతులు ) ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ముస్కు శ్రీనివాస్ రెడ్డి (కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు),నల్ల భూపాల్ రెడ్డి ( బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు)ఏలేటి వెంకటేశ్వర్ రెడ్డి (బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు ) హాజరయ్యారు.మూడు ప్రధాన పార్టీలు అనంతగిరి మండల అధ్యక్షులు ఓకే వేదికను పంచుకొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాలకి అతీతంగా గ్రామ అభివృద్దే లక్ష్యంగా యువత చదువులలో రాణించి యువత తల్లిదండ్రుల ఆశయాలను వారి యొక్క లక్ష్యాలను చేరుకోవాలని స్ఫూర్తిదాయకంగా నిలవాలని సందర్భంగా వారు కోరారు.అనంతరం పగిళ్ల జాన్ రెడ్డి (చనుపల్లి గ్రామ అభివృద్ధి కమిటి అధ్యక్షులు) మాట్లాడుతూ గ్రామంతో తనకి ఉన్న అనుబంధాన్ని పంచుకుంటూ మనం ఏ దేశంలో స్థిరపడినా కాని మన శాశ్వత చిరునామ మనం పుట్టిన ఊరు అవుతుందని సంబోధించారు. తాను చదువుకున్న రోజుల్లో తాను పడ్డ కష్టాన్ని వివరిస్తూ ఈ రొజు తాను ఒక సిమెంట్ ఫ్యాక్టరీ కి జనరల్ మేనేజర్ స్థాయికి ఎదిగాను అని వివరిస్తూ ఇప్పుడు ఉన్న యువత వారి వారి లక్ష్యాలను చేరుకోవాలంటే పట్టుదల,కృషి అవసరమని వారు చెప్పారు.చంధా అప్పారావు ( డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్) మాట్లాడుతూ ఏ దేశ చరిత్ర చూసినా తరగతి అనే నాలుగు గోడల మధ్యన నిర్మించబడుతుంది.అందుకే ప్రతి ఒక్కరు చదువును అధ్యయనం చేయాలి బాగా చదవాలి అని అన్నారు.చదువుతోటే పేదల బ్రతుకులు మారతాయని ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చుని మార్గదర్షమైన చక్కని సందేశాన్ని వారు చెప్పారు.అదేవిదంగా ముస్కు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో మొదటి టీచర్ జాబ్ నేను సంపాదించి 24 సంవత్సరాల తరువాత మళ్ళీ మా గ్రామం నుండి డీఎస్సీ లో ఒకరు 2వ ర్యాంకు, మరొకరు 6 వ ర్యాంకు సంపాదించినందుకు చాల సంతోషంగా ఉన్నదని తెలియజేశారు.తన తండ్రి జ్ఞాపకార్ధంగా రాంరెడ్డి ఫౌండేషన్ స్థాపించి.ఈ ఫౌండేషన్ ద్వారా విద్యార్ధులకు ప్రోత్సాహకరంగా జిల్లాస్థాయి ఎంట్రెన్స్ పరీక్షలలో 100 లోపు ర్యాంకు సాధించిన వారికి మరియు రాష్ట్ర,కేంద్రస్థాయి ఎంట్రెన్స్ పరీక్షలలో 1000 లోపు ర్యాంకు సాధించిన వారికి ప్రోత్సాహకంగా 10,000 రూపాయలను ముస్కు రాంరెడ్డి ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం దసరా పండుగ రోజున ఇస్తానని ఈ సందర్భంగా వారు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,విద్యార్ధులు,నిరుద్యోగులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న బోర్‌వెల్ లారీ

### యువకుడు అక్కడిక్కడే మృతి

**మహబూబాబాద్,అక్టోబరు14(జనంసాక్షి) :**
మహబూబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైక్‌ను బోర్ వెల్ లారీ ఢీకొట్టడంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన తొర్రూరు పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిని వివరాలు ఇలా ఉన్నాయి. ఫొటో గ్రాఫర్ కూన వరుణ్ (20) అనే యువకుడు బైక్‌పై వెళ్తున్నాడు. ఈ క్రమంలో తొర్రూరు పట్టణంలోని వరంగల్ ? ఖమ్మం జాతీయ రహదారిపై బైక్ ను బోర్ వెల్ లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో వరుణ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడిది మేడ్చల్ జిల్లా సూరారానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఫ్రెండ్ సూర్యతో కలిసి బైక్ పై హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంటున్నట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# మాధారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### వరి సన్నాలకు రూ.500 బోనస్

**కారేపల్లి, అక్టోబర్14(జనంసాక్షి) :**
కారేపల్లి మండలం మాధారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల ప్రత్యేక అధికారి నవీన్‌బాబు, తహసీల్ధార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో సురేందర్ లు సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు ఆధ్యక్షతన జరిగిన సభలో స్పెషల్ ఆఫీసర్ నవీన్‌బాబు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం సన్నరకం రూ.2320 మద్దతు ధరతో పాటు అదనంగా బోనస్ అందించటానికి ప్రభుత్వం కొనుకేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ధాన్యం సన్న రకాలకు మాత్రమే బోనస్ రూ.500 ఉంటుందన్నారు. కారేపల్లి మండలంలో 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగింద న్నారు. కేంద్రాలకు స్థలాల గుర్తింపు జరిగిం దని ఈనెల చివరి నాటికి అన్ని కేంద్రాలను ప్రారంభించటం జరుగుతుందన్నారు. ఎల్‌బీ రేషియో(బియ్యపు గింజ పొడువు- వెడల్పు) ఆధారంగా సన్నరకాల నిర్ణయించటం జరుగుతుంద న్నారు. ఎల్‌బీ రేషియో 2.5 కంటే ఎక్కువ ఉండలన్నారు. సన్నా రకాల గుర్తింపుకు కోనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వి నియోగం చేసుకోని ప్రభుత్వం ఇస్తున్న బోనస్‌ను అందుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏవో బీ.అశోక్ కుమార్, ఎంపీవో రవీంద్రప్రసాద్, ఏఈవో ప్రకాశం, సీసీ సొందు, సోసైటీ కార్యదర్శి బల్లు హన్మంతరావు, మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్, రైతులు భాగం నాగేశ్వరరావు, కిలారి అప్పారావు, పాపినేని నాగేశ్వరరావు, మంకిన్ని చిన్నసైదయ్య, తుమ్మోజు రామమూర్తి, తన్నీరు సత్యనారాయణ, మంకిన్ని పెద్దసైదయ్య, సామినేని రామకోటయ్య, బర్మావత్ కోటి, కుర్ర శ్రీనివాస్, అజ్మీర శారద తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను సత్వరమే అమలు చేయాలి

### ఎఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరం సత్యనారాయణ డిమాండ్

**పాల్వంచ, అక్టోబర్ 14 (జనంసాక్షి) :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను సత్వరమే అమలు చేయాలని ఎఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమరం సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కార్యవర్గ సమావేశం మండలంలోని శ్రీనివాసగర్‌లో జిల్లా అధ్యక్షులు ఉప్పరపోయిన రామ్మూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కొమరం సత్యనారాయణ మాట్లాడుతూ రైతాంగం పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు మద్దతు ధరలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆరు గ్యారెంటీలని తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దేశానికి రైతే వెన్నుముక, దేశానికి రారాజు, రైతు లేనిదే రాజ్యం లేదని, పాలకులు చెప్పేటటువంటి మాటలు ఏవైతే ఉన్నాయో, అవి ఎన్నికల ముందు వాళ్ల పబ్బం గడుపుకోవటం కోసం రైతులని వంచించి, దగా చేసి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో మొండిచెయ్యి చూపెట్టి అధికారం చేపట్టాక, ఈరోజు రైతులని కూలీలని ఆదమర్చి రైతుల పట్ల మొండిగా వ్యవహరిస్తుందన్నారు. అఖిలభారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలకవర్గాలు ఇచ్చినటువంటి



హామీలు అమలుకై అక్టోబర్ 15 నుంచి 27 వరకు మండల డివిజన్ కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని, 28న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన ధర్నా కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. పాలకవర్గ విధానాలు దళారీల, దోపిడీ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల పట్ల అఖిల భారత రైతు కూలీ సంఘం అలుపెరగని పోరాటం చేస్తుందని ఈ పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మలుగూరి సుగుణ, వీరమల్ల ఉమ, చర్ప కృష్ణ, భూక్యా కిషన్, గొగ్గల పాపారావు, రాము, వెంకన్న, తాటి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండగతో పెరిగిన మద్యం అమ్మకాలు

### ఒక్కరోజే 200 కోట్ల అమ్మకాలు జరిగినట్లు వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్14 (జనంసాక్షి) :**
దసరా పండుగ నేపథ్యంలో తెలంగాణలో జోరుగా మద్యం అమ్మకాలు కొనసాగాయి. రాష్ట్రంలో దసరా మద్యం అమ్మకాలు రూ. 1100 కోట్లు దాటాయి. ఈ నెల 11న ఒక్కరోజే రూ.200.44 కోట్లు, 10న రూ.152 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. అక్టోబర్ 1 నుంచి 10 వరకు రూ.852.40 కోట్ల విలువైన మందు అమ్ముడైనట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్ లలోనూ అమ్మకాలు పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు.. మద్యం భారీగా ఆదాయం తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. ÷ూష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. దసరాకు ముందు నుంచే మొదలైన మద్యం కిక్కు శని, ఆదివారాల్లో పీక్స్‌కు చేరింది. సెప్టెంబర్ 30 వరకు 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరగ్గా? అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ 1,100 కోట్ల మేర విలువైన 10 లక్షల 44వేల కేసుల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. 10 రోజులవ్యవధిలోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయాయట. మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడ్డి టాప్‌లో ఉండగా ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు తర్వాతి మూడు స్థానాల్లో ఉన్నాయి.